

# మనం హైదరాబాద్

రంగారెడ్డి | మేడ్చల్

మంగళవారం | 8 | జులై | 2025 పేజీలు: 14


## జాబ్ మేళా

-మెడ్‌ప్లస్‌లో 100 ఫార్మసిస్ట్ పోస్టులు

-ఈ నెల 10 మేళా నిర్వహణ

ఉస్మానియా వర్సిటీ, మనం న్యూస్: ఓయూ ఎంప్లాయిమెంట్ బ్యూరో ఆధ్వర్యంలో మెడ్ ప్లస్ ఫార్మసీ ఆధ్వర్యంలో ఈ నెల 10న ఉదయం 11 గంటలకు జాబ్ మేళా నిర్వహించనున్నారు. ఆర్ట్స్ కాలేజీ ఎదురుగా ఉన్న ఎంప్లాయిమెంట్ బ్యూరో కార్యాలయంలో జాబ్ మేళా జరుగుతుంది. ఫార్మాసిస్టు, అసిస్టెంట్ ఫార్మసిస్ట్ లకు చెందిన 100 పోస్టులను భర్తీ చేయనున్నారు. డీ ఫార్మసీ, బీ ఫార్మసీ, ఎం ఫార్మసీ, డిగ్రీ చేసిన యువతి యువకులకు 18 నుంచి 30 సంవత్సరాల వయసు వారికి మాత్రమే ఈ జాబ్ మేళాలో అవకాశం కల్పిస్తున్నట్లు యూనివర్సిటీ ఎంప్లాయిమెంట్ ఇన్ఫర్మేషన్ బ్యూరో డిప్యూటీ చీఫ్ తెలిపారు. రూ.12 వేల నుంచి రూ.25 వేలవరకు వేతనం ఉండే ఈ ఫార్మసిస్ట్ ఉద్యోగాలకు మరిన్ని వివరాలకు సాయి శైలేష్ సెల్: 9666662481లో సంప్రదించవచ్చు.

# మొక్కల హారం

-ఇంటికి రెండు మొక్కలు లక్ష్యం

-హెచ్ఎండీఏ ఆధ్వర్యంలో 4.50 కోట్ల మొక్కలు

-జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో 25 లక్షల మొక్కలు



భాగ్యనగరం బ్యూరో, మనం న్యూస్: కుతుబ్‌షాహీల ముందుచూపు.. అసఫ్‌జాహీల ఆలోచనలకు ప్రతిరూపంగా రూపొందిన భాగ్యనగరం ఒకప్పుడు గొలుసుకట్టు చెరువులు.. పండ్ల తోటలతో ఆహ్లాదంగా ఉండేంది. కాలక్రమంలో కాంక్రీట్ జంగిల్‌గా మారడంతో చెరువులు మాయమయ్యాయి.. పచ్చదనం కరువయ్యింది.. కాలుష్యం పెరిగిపోయి ఆరోగ్యానికి హానికలిగే పరిస్థితులు నెలకొన్నాయి. భవిష్యత్ తరాలను దృష్టిలో ఉంచుకుని పచ్చదనం పెంపొందిస్తూ భాగ్యనగరానికి మొక్కల హారం వేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఆలోచిస్తున్నది. ఇందులో భాగంగానే హెచ్ఎండీఏ, జీహెచ్ఎంసీ, మెట్రో రైల్, జలమండలి.... తదితర విభాగాల ద్వారా ఓఆర్ఆర్ లోపల నూతనంగా దాదాపు ఐదు కోట్ల మొక్కలు నాటాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ క్రమంలోనే పర్యావరణ పరిరక్షణ.. పర్యావరణ హితంలో భాగంగా సోమవారం రాజేంద్రనగర్ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో నిర్వహించిన వనమహోత్సవ కార్యక్రమాన్ని సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించి రుద్రాక్ష మొక్కను నాటడం జరిగింది. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ... అమ్మ పేరిట పిల్లలు మొక్క నాటాలని.. అమ్మలు కూడా పిల్లల పేరిట మొక్కలు నాటాలని.. ఇంటికి రెండు మొక్కల చొప్పున నాటి ప్రకృతిని పరిరక్షించాలని పిలుపునిచ్చారు.



2

## చర్యలు చేపడతాం

-హైడ్రా బాస్ ఏవీ రంగనాథ్



2

## సత్వరం పరిష్కరించాలి

-బల్దియా బాస్ ఆర్‌వీ కర్ణన్



2

## జాప్యం చేయరాదు

-మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్లు



## పెండింగ్‌లో పెట్టరాదు

-రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్

2




12

## క్షుణ్ణంగా పరిశీలించాలి

-హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన

## ఆన్‌లైన్‌లో అప్‌డేట్

-వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



2



2

## సేఫ్టీ క్లబ్స్

-పాఠశాలలు, కాలేజీల్లో ఏర్పాటు



## క్లియరెన్స్ పరేషాన్?

-సీఎం వద్దకు వివాదం?

2






# క్లియరెన్స్ పరేషాన్?

**-సీఎం వద్దకు వివాదం?**

సిటీబ్యూరో, మనం న్యూస్: బల్దియా పరిధిలో నిర్మాణాలు పూర్తయిన తరువాత జారీ చేసే ఓసీ కోసం వేధింపులు పెరిగిపోతున్నాయనే ఆరోపణలు వస్తున్నాయి. ముఖ్యంగా చెరువులు, కుంటలు, నీటి తటాకాలకు సమీపంలో లేని భవనాలకు కూడా రెవెన్యూ ఎన్ఓసీ, సమీపంలో ఉన్న భవనాలకు బఫర్ క్లియరెన్స్ సర్టిఫికెట్లను తప్పనిసరి చేయడం ఏమిటని బాధితులు మండిపడుతున్నారు. భవన నిర్మాణ అనుమతి జారీ చేసే సమయంలోనే నిర్మాణం చేపట్టనున్న స్థలానికి సంబంధించిన అన్ని రకాల పత్రాలతో పాటు లింకు డాక్యుమెంట్లను పరిశీలించి అనుమతులు మంజూరు చేస్తున్న విషయం విధితమే. తక్కువ డీవియేషన్స్‌తో నిర్మాణం పూర్తయిన భవనాలకు జారీ చేసే అక్యుపెన్సీ సర్టిఫికెట్ల కోసం లేక్స్, రెవెన్యూ ఆఫీసుల చుట్టూ ప్రదక్షిణలు చేయాల్సి వస్తున్నది. కొత్త నిబంధనతో బల్దియాతో పాటు వివిధ కార్యాలయాలలో కూడా మామూళ్లు సమర్పించుకోవాల్సి వస్తుందని బాధితులు మండిపడుతున్నారు. డబ్బు ఇవ్వనిదే ఫైల్ కదలదని.. ఎన్ని కొర్రీలు పెడితే అంత చెల్లించుకోవాల్సిందే.. అంటూ మధనపడుతున్నారు. ఈ క్రమంలోనే కొందరు జెడ్‌సీలు చెరువులు, కుంటలు, నాలాలకు దగ్గరలో లేని భవనాల ఓసీ కోసం క్లియరెన్స్ సర్టిఫికెట్లు తప్పనిసరి అంటూ మొండికేస్తున్నారు. ఇదిలాఉండగా రాజకీయ ఒత్తిళ్లతో నిర్మాణ అనుమతుల విషయంలో శేరిలింగంపల్లి, ఖైరతాబాద్, ఎల్‌బీనగర్, చార్మినార్ జెడ్‌సీల వ్యవహారం విమర్శలకు తావిస్తున్నది. హైడ్రాలో ఫిర్యాదులు చేసినా.. ఐఏఎస్ అధికారులు అనుమతులు జారీ చేసినందున తాము ఏమీ చేయలేమని తేల్చిచెబుతున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఏదేమైనా క్లియరెన్స్ వివాదంపై కొందరు ప్రతినిధులు సీఎం రేవంత్‌రెడ్డిని కలిసి విన్నవించాలని యోచిస్తున్నట్లు సమాచారం.



# చర్యలు చేపడతాం

**-హైడ్రా బాస్ ఏవీ రంగనాథ్**

రాణీగంజ్, మనం న్యూస్: రోడ్లు ఆక్రమిస్తున్నారని.. పార్కులు ఆక్రమించుకుని నిర్మాణాలు చేపడుతున్నారంటూ.... హైడ్రాలో ఫిర్యాదులు నమోదవుతున్నాయి. ఈ మేరకు పలువురు హైడ్రా ప్రజావాణికి ఫిర్యాదు చేశారు. రహదారులను ఆక్రమించడం.. అడ్డంగా గోడ కట్టేయడంతో దారి లేని పరిస్థితులు ఏర్పడుతున్నాయి. ఆఖరుకు 20 గజాల స్థలాన్ని కూడా వదలడంలేదని.. గుడిమల్కాపూర్ కూరగాయల మార్కెట్ వద్ద కబ్జా రుజువు చేస్తోంది. నాలాల పైన ఉన్న వెడల్పు కిందకు వచ్చేసరికి విస్తరించాల్సింది పోయి.. కుంచించుకు పోయిన దృశ్యాలు అనేకం ఉన్నాయి. ఇలా సోమవారం హైడ్రా నిర్వహించిన ప్రజావాణికి మొత్తం 49 ఫిర్యాదులు రాగా.. అందులో ఎక్కువ శాతం రహదారులు, పార్కుల ఆక్రమణలపైనే ఉన్నాయి. ఫిర్యాదులను హైడ్రా బాస్ ఏవీ రంగనాథ్ పరిశీలించారు. గూగుల్ మ్యాప్స్ ద్వారా క్షేత్రస్థాయి పరిస్థితిని తెలుసుకున్నారు. సంబంధిత అధికారులకు ఆ సమస్య పరిష్కార బాధ్యతలు అప్పగించారు.

# సేఫ్టీ క్లబ్స్



**-పాఠశాలలు, కాలేజీల్లో ఏర్పాటు**

భాగ్యనగరం బ్యూరో, మనం న్యూస్: భౌతిక భద్రత.. సైబర్ భద్రత.. డ్రగ్స్ నివారణ.. మానసిక ఆరోగ్యం.... అంశాలపై దృష్టి సారించేలా సేఫ్టీ క్లబ్స్ ఏర్పాటు చేస్తున్నారు. భాగ్యనరాన్ని అత్యంత భద్రత కలిగిన నగరంగా తీర్చిదిద్దే దిశగా కార్యాచరణ రూపొందించి విద్యార్థులే సేఫ్టీ అడ్వకేట్స్‌గా మారుస్తున్నారు. విద్యార్థుల నేతృత్వంలో కొనసాగే ఈ క్లబ్‌ల ద్వారా.. భద్రత, బాధ్యత, ఆత్మస్థయిర్యం ఎలా పెంచుకోవాలో యువత నేర్చుకుంటారు.

యువత భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని హైదరాబాద్ సిటీ పోలీస్ తెలంగాణ ప్రభుత్వంతో కలిసి, విద్యా సంస్థలు, స్వచ్ఛంద సంస్థల సహకారంతో సేఫ్టీ క్లబ్ కార్యక్రమం ఏవీ కాలేజ్‌లో ప్రారంభించడం జరిగింది. భద్రత అనేది కేవలం పాఠశాల గేట్ల వరకే పరిమితం కాదని.. మనసు, భావోద్వేగాలు, డిజిటల్ ప్రపంచంలోనూ పిల్లలకి రక్షణ అవసరమని.. ఈ కాలేజ్ నుంచి సీఎం రేవంత్‌రెడ్డి పూర్వ విద్యార్థిగా ఉండటం గర్వకారణమని.. ఇలాంటి గొప్ప కార్యక్రమానికి కాలేజ్ వేదిక కావడం ఆనందంగా ఉందంటూ కళాశాల ప్రన్సిపాల్ రాజలింగం ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం సెంట్రల్ జోన్ డీసీపీ శిల్పవల్లి మాట్లాడుతూ... ఈ క్లబ్ పిల్లలను కట్టడి చేయడం కోసం కాదని.. వాళ్లను శక్తివంతంగా తయారుచేసేందుకు పిల్లలకి భద్రత ఎలా ఉండాలి? ఏం చేయాలి? నేర్పడానికి ఇది మంచి అవకాశమన్నారు. యువత ప్రమాదాలను గుర్తించి, తగిన విధంగా వివేకంతో స్పందించేలా, సమస్యను ధైర్యంగా ఎదుర్కొనేలా చేస్తుందన్నారు ఈ క్లబ్‌లు హైదరాబాద్‌ను భద్రమైన నగరంగా ముందుకు తీసుకుని వెళ్ళే విధంగా.. తెలంగాణను డ్రగ్-ఫ్రీ రాష్ట్రంగా మార్చడంలో కీలక పాత్ర పోషిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన మాట్లాడుతూ, ఈ క్లబ్ విద్యార్థుల్ని బాధ్యతతో కూడిన పౌరులుగా తీర్చిదిద్దే ప్రయత్నమని... ఇవి కేవలం క్లాస్‌రూమ్ కార్యక్రమాలు కాదని.. జీవితానికి అవసరమైన పాఠాలు నేర్పేవని.. ప్రతీ స్కూల్, కాలేజ్‌లో కూడా ఇవి ఏర్పాటు కావాలన్నారు. విద్యార్థులు చేడు అలవాట్లకు దూరంగా ఉండాలని.. క్రమశిక్షణ, కృషితో జీవితంలో విజయం సాధించవచ్చని.. ఈ క్లబ్లు యువతలో మార్పులకు ప్రతి రూపాలుగా తయారుచేస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

# జాప్యం చేయరాదు

**-మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్లు**



మేడ్చల్ బ్యూరో, మనం న్యూస్: ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు అందజేస్తూ జాప్యం లేకుండా సత్వరమే అర్జీలను పరిశీలించి పరిష్కరించాలని మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్లు విజయేందర్‌రెడి, రాధికగుప్తా అధికారులను ఆదేశించారు. సోమవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వారు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వారి అర్జీదారులను స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని.. దరఖాస్తుల పరిశీలనలో ఎలాంటి జాప్యం ఉండకూడదని ఆదేశించారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టాల్సిన బాధ్యత మనందరి పైన ఉన్నదని అన్నారు.

# పెండింగ్‌లో పెట్టరాదు

**-రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్**

రంగారెడ్డి బ్యూరో, మనం న్యూస్: ప్రజల నుంచి అందిన అర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా సత్వరమే పరిష్కరించాలని రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్ అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తమ అర్జీలను అందించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు వెంటనే పరిష్కరించాలని, అర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.






# సత్వరం పరిష్కరించాలి

**-బల్దియా బాస్ ఆర్‌వీ కర్ణన్**

ట్యాంక్‌బండ్, మనం న్యూస్: ప్రజావాణిలో వచ్చిన విన్నపాలను సత్వరమే పరిష్కరించాలని బల్దియా బాస్ ఆర్‌వీ కర్ణన్ అధికారులను ఆదేశించారు. సోమవారం జీహెచ్‌ఎంసీ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో ప్రజలు తమ విన్నపాలను అందజేశారు. ఈ సందర్భంగా బల్దియా బాస్ కర్ణన్ మాట్లాడుతూ... ప్రజల విన్నపాల పరిష్కారంలో అధికారులు నిర్లక్ష్యం వహించవద్దని, అధికారులను ఆదేశించారు. ప్రతి అర్జీదారు సమస్య పరిష్కారం కోసం తిరిగి అదే సమస్య విన్నవించకుండా హెచ్‌ఓడీలు కృషి చేయాలన్నారు.

# ఆన్‌లైన్‌లో అప్‌డేట్

**-వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**

వికారాబాద్ బ్యూరో, మనం న్యూస్: ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులకు ప్రాధాన్యతనిస్తూ వెంటనే పరిష్కరించాలని వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులను ఆదేశించారు. ఫిర్యాదుల వివరాలను ఆన్‌లైన్‌లో అధికారులు అప్‌డేట్ చేయాలన్నారు. ఈ మేరకు సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రజల నుంచి వచ్చిన 105 ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రతీక్‌జైన్ మాట్లాడుతూ... ప్రజా ఫిర్యాదులను సంబంధిత అధికారులు పెండింగ్‌లో ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలన్నారు.



# యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం

## పాల్గొన్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి




కడ్తాల్, జులై 07 ( మనం, న్యూస్ ) : కడ్తాల్ మండలం మైసిగండి ఎస్.కే ప్యాలెస్ లో సోమవారం కల్వకుర్తి నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు దళపతిగౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి యూత్ కాంగ్రెస్ కృషి చేయాలని యూత్ కాంగ్రెస్ నాయకులను కోరారు.పార్టీ ఇచ్చే కార్యక్రమంలో పాల్గొని విజయవంతం అయ్యే విధంగా చేయాలని తెలిపారు.తెలంగాణలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లో యూత్ కాంగ్రెస్ ద్వారా విస్తృత ప్రచారం చేయాలని కోరారు. కల్వకుర్తి నియోజకవర్గాల్లో చేపట్టే అభివృద్ధి కార్యక్రమాల్లో యూత్ కాంగ్రెస్ ద్వారా ప్రజలను భాగస్వామ్యం చేయాలని కోరారు. పార్టీ కోసం కష్ట పడ్డ ప్రతి యూత్ కాంగ్రెస్ నాయకుడికి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అవకాశం కల్పిస్తామని పేర్కొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో యూత్ కాంగ్రెస్ పటిష్టంగా ఉండి ప్రతి ఒక్కరు బాధ్యతగా తీసుకోవాలన్నారు.

ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు అయిల్ల శ్రీనివాస్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యట నరసింహ, జిల్లా అధికార ప్రతినిధి శ్రీనివాస్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు బీచ్యా నాయక్, సింగల్ విండో డైరెక్టర్ చేగూరి వెంకటేష్, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లక్ష్మీకాంత్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు నాగేందర్ రెడ్డి, జిల్లా యూత్ కాంగ్రెస్ ఇంచార్జిలు రామచంద్రరెడ్డి, అరవింద్, ప్రధాన కార్యదర్శులు క్యామ రాజేష్, అభినవ్ రెడ్డి,అనిల్ గౌడ్, తాలూకా జనరల్ సెక్రటరీలు అనిల్, నరేష్,బాలరాజు, మండల అధ్యక్షులు బోసు రవి, పసుల శ్రీకాంత్, శివగౌడ్, భారత్ గౌడ్, బాబా యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# వసతి కల్పించండి

## -కలెక్టర్‌ను కోరిన టీజీఓ నేతలు

లక్డీకాపూల్, మనం న్యూస్: హైదరాబాద్ కలెక్టర్ కార్యాలయం ప్రాంగణంలో టీజీఓఎస్ అసోసియేషన్ శాఖ కార్యాలయం ఏర్పాటుకు అవసరమైన వసతి కేటాయించమని కోరుతూ.. హైద్రాబాద్ కలెక్టర్ హరిచందనను టీజీఓ ప్రతినిధులు కలిసి వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా హైదరాబాద్ జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందిస్తూ, అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో టీజీవో హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు ఎంబీ కృష్ణ యాదవ్, ఉపాధ్యక్షురాలు ఎంజులా రెడ్డి, కార్యదర్శి మొహమ్మద్ అబ్దుల్ ఖాదర్, ట్రెజరర్ ఎంవీ రమణలతో పాటు ఇతర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.



# వడ్లూరి లింగం అనుమానస్పద మృతి

ఘట్కేసర్ జూలై 07 (మనం న్యూస్): ఘట్కేసర్ పోలీస్ స్టేషన్ పరిధిలో అనుమానస్పద వ్యక్తి మృతి. ఘట్కేసర్ సీఐ పరశురాం తెలిపిన వివరాల ప్రకారం. మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ పోలీస్ స్టేషన్ పరిధి ఏదులాబాద్ లోని లక్ష్మీ నారాయణ చెరువులో అనుమాన స్థితిలో మృతదేహం లభ్యం. మర్డర్ గా అనుమానం వ్యక్తం చేస్తున్న పోలీసులు. గొంతును వైరుతో ఉరి పెట్టీ చంపినట్లు తెలుస్తుంది.

మృతుడు వడ్లూరి లింగం(42) తండ్రి వడ్లూరి ఎల్లయ్య గా గుర్తించిన పోలీసులు. మృతుడు ముషీరాబాద్ కవాడిగూడ ముగ్గుబస్తీకి చెందిన వాడిగా గుర్తింపు.

అనుమానాస్పదంగా కనిపించిన మృతదేహం పరిసర ప్రాంతంలో లింగం ని చంపి చనిపోయిన వ్యక్తిని చెరువు తూము వద్దకి తీసుకొచ్చి, చెరువు కట్ట మీద నుండి తూము వరకు చనిపోయిన వ్యక్తిని గుంజుకు పోయి తూము నుండి చెరువులో పడేసినట్లు కనిపిస్తున్న ఆనవాలు. కట్ట భూమిపై పడిన గుర్తులు, మనిషిని గుంజుకు పోయినట్లు తెలుస్తుంది.

మృతుని తొడకి బలమైన గాయం కనిపిస్తుంది. మృతదేహం కనిపించడంతో గ్రామస్తులు పోలీసులకు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు, మృతుని డెడ్ బాడీని గాంధీ ఆసుపత్రికి తరలించి, దర్యాప్తు చేస్తున్నారు. ప్రాథమికంగా మర్డర్ గా గుర్తించిన పోలీసులు క్లూస్ టీం ఆధారంగా దర్యాప్తు చేస్తున్నారు. కేసు నమోదు చేసి పూర్తి వివరాలు రాబడతామని సిఐ పరశురాం తెలిపారు..

# ఫార్మాసిటీ ఏర్పాటు కోసం భూములు ఇచ్చిన రైతులను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుంది

## ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి

ఇబ్రహీంపట్నం జూలై 7 (మనం న్యూస్): కందుకూరు మండలంలోని మీర్ ఖాన్ పేట్ వద్ద ఫార్మా రైతుల కోసం కేటాయించిన ప్లాట్లను ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్రెడ్డి రంగారెడ్డి డ్రా పద్ధతి ద్వారా రైతులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విషం చిమ్మే ఫార్మాసిటీ వద్దని తాను మొదటి నుంచి రైతుల పక్షాన నిలబడి పోరాటం చేశానని ఆ పోరాట ఫలితంగా కాలుష్యం వెదజల్లే ఫార్మాసిటీ కాకుండా గ్రీన్ ఫార్మసిటిని ఏర్పాటు చేసుకున్నామన్నారు. భవిష్యత్తులో ఈ ప్రాంతం ఎంతో అభివృద్ధి సాధిస్తుందని ఇక్కడి భూములు బంగారం కంటే విలువైనవిగా మారుతాయని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు 4ట జి సిటీ ద్వారా ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నారని దేశంలోనే అతిపెద్ద సీటీ గా పూర్తిగా ఈ ప్రాంతం అవతరిస్తుంది. ఈ ప్రాంతం నుంచి రేడియల్ రోడ్డు వెళుతున్నందున ఫార్మా రైతుల కోసం ఏర్పాటుచేసిన లేఔట్ లో ధరలు పెద్ద ఎత్తున పెరిగే అవకాశాలు ఉన్నాయని, రైతులు తక్కువ ధరలకు ప్లాట్లు అమ్ముకోవద్దని ఆయన రైతులకు సూచించారు. అలాగే ఫార్మాసిటీ కోసం గత ప్రభుత్వం సేకరించిన 2500 ఎకరాల పట్టా భూముల రైతులను కూడా త్వరలో పిలిపించి వారితో మాట్లాడి ఒప్పించి మెప్పిస్తామని అన్నారు. రైతుల కోరుకునే విధంగా పరిహారం అందిస్తామని ఆయన తెలిపారు. నిషేధిత జాబితాలో ఉన్న పట్టా భూముల రైతులకు కూడా అన్ని రకాలుగా న్యాయం చేస్తామని గిట్టని వారు చేస్తున్న విషప్రచానాన్ని నమ్మవద్దని రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం వెన్నుదన్నుగా ఉంటుందని ఆయన అన్నారు.




ఈ కార్యక్రమం లో రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి, ఫ్యూచర్ సిటీ ఆతరిటీ చైర్మన్ శశంక, ఇబ్రహీంపట్నం, కందుకూరు ఆర్డీవోలు అనంత రెడ్డి, జగదీశ్వర్ రెడ్డి, డీసీపీ సునీత రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# అద్దె ఇవ్వలేదని సబ్ రిజిస్టర్ కార్యాలయానికి తాళం

## మూడున్నర ఏళ్లుగా అద్దె చెల్లించాలని డిమాండ్

## పలుమార్లు అధికారులను కలిసిన ఫలితం లేదు



ఇబ్రహీంపట్నం జూలై 7 (మనం న్యూస్): అద్దె చెల్లించలేదని ప్రభుత్వ అధికారులకు ఓ సామాన్యుడు షాకిచ్చిన ఘటన రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్మెట్ మండల కేంద్రంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే గ్రామానికి చెందిన రాజు అనే వ్యక్తి తన ఇంటిని సబ్ రిజిస్టర్ కార్యాలయానికి అద్దెకు ఇచ్చాడు. అయితే 2022 నుంచి ఇప్పటివరకు ఆఫీసుకు సంబంధించి అద్దెను అధికారులు చెల్లించడం లేదు. ఈ విషయంలో రాజు తనకు రావలసిన అద్దెను ఇప్పించాలంటూ పలుమార్లు మొరపెట్టుకున్నాడు. ఉన్నత ఉన్నతాధికారులను కూడా కలిశాడు. అయినా వారి నుంచి ఎలాంటి స్పందన లేకపోవడంతో ఇవాళ ఉదయం రాజు కార్యాలయంలోకి ఎవరు వెళ్లకుండా తాళం వేశాడు. అదే చెల్లించేంతవరకు తాళం తీసేది లేదని మూడున్నర ఏళ్ళు బకాయిలను వెంటనే చెల్లించాలని అక్కడే కూర్చున్నాడు. అయితే సబ్ రిజిస్టర్ ఆఫీస్ కు తాళం వేయడంతో ఆయా రిజిస్ట్రేషన్లకు ఇవాళ స్లాబ్ బుక్ చేసుకున్న జనం ఆఫీస్ బయట నిలబడి తడికపూలు కాస్తున్నారు. ఆయన కార్యాలయానికి ఇల్లు తీసుకుని అద్ద చెల్లించకపోవడం ఏంటని అధికారులపై పలువురు మండిపడుతున్నారు...

# పెరుగుతున్న న్యూరో-సంబంధిత సమస్యలు

పంజాగుట్ట,మనంన్యూస్: తెలంగాణ పీఎంఆర్ దినోత్సవాన్ని జరుపుకుంటున్న నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆరోగ్య సంరక్షణ నిపుణులు నరాల సంబంధిత సమస్యల నుంచి కోలుకుంటున్న రోగులకు ప్రాథమిక స్థాయిలో మద్దతులో మార్పు రావాలని కోరుతున్నారు.స్ట్రోక్,వెన్నుపాము గాయాలు,బాధాకరమైన మెదడు గాయాల వంటి పరిస్థితులలో కేవలం ప్రాణాలను నిలబెట్టడం మాత్రమే కాకుండా వారి జీవన నాణ్యతను పునరుద్ధరించడంపై దృష్టి పెట్టాలని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.దీనిపై హెచ్సీఏహెచ్ సోమాజిగూడలోని ఫిజియాట్రిస్ట్ డాక్టర్ ఆస్తిక్ భట్ మాట్లాడుతూ భారతదేశంలో మరణాలకు రెండో ప్రధాన కారణం స్ట్రోక్ కాగా,తెలంగాణలో 30-40 ఏళ్ల లోపు యువకులను ఇది ఎక్కువగా ప్రభావితం చేస్తోందన్నారు.హైదరాబాద్,వరంగల్,కరీంనగర్ వంటి జిల్లాల్లో అధిక రక్తపోటు,నిశ్చల జీవనశైలి,నిర్ధారణ కాని దీర్ఘకాలిక ఆరోగ్య పరిస్థితుల వల్ల కేసులు పెరుగుతున్నాయన్నారు.అత్యవసర సంరక్షణ సౌకర్యాలు ఉన్నప్పటికీ చాలా మంది రోగులు ముఖ్యంగా చిన్న పట్టణాల్లో రికవరీ ప్రణాళిక లేకుండానే డిశ్చార్జ్ అవుతున్నారనీ వివరించారు.స్ట్రోక్ బాధితులను సాధారణ వ్యాయామ సలహాలతో ఇంటికి పంపడం జరుగుతోందని,అయితే వాస్తవానికి న్యూరో-పునరావాసం మొదటి 72 గంటలలోనే ప్రారంభం కావాలని నొక్కి చెప్పారు.హెచ్సీఏహెచ్



గచ్చిబౌలిలోని డాక్టర్ శివ కూడా యువతలో స్ట్రోక్ కేసులు పెరుగుతున్నాయని,వీరికి నిర్మాణాత్మక పునరావాసం అందిస్తే త్వరగా కోలుకుంటారని పేర్కొన్నారు.హెచ్సీఏహెచ్ సహ వ్యవస్థాపకుడు డాక్టర్ గౌరవ్ తుక్రాల్ మాట్లాడుతూ 'గోల్డెన్ విండో' - ముఖ్యంగా మొదటి 90 రోజులలో - ఇన్పేషెంట్ పునరావాసం ప్రారంభించే రోగులు మెరుగైన ఫలితాలను పొందుతారని, హెచ్సీఏహెచ్లో 92శాతం కంటే ఎక్కువ మంది రోగులు మూడు నెలల్లోనే కోలుకుంటున్నారని వివరించారు.పీఎంఆర్ దినోత్సవం సందర్భంగా హెచ్సీఏహెచ్ హైదరాబాద్ సెంటర్ రక్తదాన శిబిరాన్ని కూడా నిర్వహించింది.తెలంగాణ అంతటా స్ట్రోక్,న్యూరోట్రామా భారం పెరుగుతున్నందున టైర్ 2, టైర్ 3 జిల్లాల్లో న్యూరో-పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేయాలని,నాన్-కమ్యూనికేషన్ డిసీజ్ ప్రోగ్రామ్లలో ఈ పునరావాస మార్గాలను చేర్చాలని హెచ్సీఏహెచ్ నిపుణులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.



## రాయపోల్ గ్రామంలో నీటి సమస్య తీర్చాలని సెక్రటరీకి వినతిపత్రం

ఇబ్రహీంపట్నం జూలై 7 (మనం న్యూస్): రాయపోల్ గ్రామం లో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు గోదల శేఖర్ రెడ్డి, మాజీ ఎంపిటిసి దొండ విష్ణువర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో రాయపోలు గ్రామంలో గత రెండు నెలలు గా నీటి ఏద్దడి కారణంగా గ్రామ పంచాయతీ సెక్రటరీ కి పలుమార్లు విజ్ఞప్తి చేయడం జరిగింది. గ్రామం లో ఉన్న నీటి సమస్య ని త్వరగా పరిష్కరించాలని కోరినప్పుడు పై నుండి కృష్ణ వాటర్ సరిగ్గా రావడం లేదని అరకోర సమాధానం చెప్పి తప్పించు కోవడం జరుగుతుంది. ఇకనైనా గ్రామ సమస్య లపై ద్రుష్టి పెట్టి గతం లో ఉన్న బోర్లని ఉపయోగం లోకి తీస్కొని నీటి ఏద్ధడిని తీర్చగలరని తెలియజేస్తూ అలాగే గ్రామం లోని పలు సమస్యలపై వినతిపత్రం ఇవ్వడం జరిగింది. గ్రామం లో నేటి సమస్యను పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున ఉద్యమం చేపడుతామని హెచ్చరించారు. పలు సమస్య లపై పంచాయతీ కార్యదర్శి తో చర్చించి వెంటనే పరిష్కారం చేయాలని వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు రమణారెడ్డి, కానుగుల సత్యనారాయణ, గంగనమోని సత్యనారాయణ, దోర్నాల నరసింహ, అర్జున్, చంటి, కానుగుల అనిల్, శంకర్, మహేందర్, దాసరి రవీందర్, మేకల నవీన్, ప్రవీణ్ తదితరులు పాల్గొనడం జరిగింది...

## బుగ్గయ్య గౌడ్ సేవలు మరువలేనివి

కడ్తాల్, మనం, న్యూస్ : ఆమనగల్లు మాజీ ఎంపీపీ పాలకుర్ల బుగ్గయ్య గౌడ్ 4వ వర్ధంతి సందర్బంగా సోమవారం కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణ రెడ్డి ఎక్వాయిపల్లి లోని వారి నివాసంలో కార్యక్రమానికి హాజరై ఘన నివాళులు అర్పించారు, ఈ సందర్బంగా కుటుంబ సభ్యులతో మరియు నాయకులతో స్వర్గీయ బుగ్గయ్య గౌడ్ తో ఉన్న అనుబంధని గురించి వివరించారు, వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కుటుంభ సభ్యులు, మాజీ ఎంపీటీసీ ఉమావతిబుగ్గయ్య గౌడ్, తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు రవికాంత్ గౌడ్, కరుణాకర్ గౌడ్, నాయకులు టీపీసీసీ సభ్యులు శ్రీనివాస్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహా, సింగల్ విండో డైరెక్టర్ వెంకటేష్, నాయకులు యాదయ్య గౌడ్, రమేష్ నాయక్, సుమన్, మల్లేష్ అజీజ్ శ్రీను, లక్ష్మణ్, చందు, శ్రీకాంత్, వెంకటేష్ మధు, మహేష్ తదితరలు పాల్గొన్నారు.







## మెట్రో ట్రైన్స్ ద్వారా బ్రాండింగ్ క్యాంపెయినింగ్‌కు సిద్ధమైన కొనికా మినోల్టా

పంజాగుట్ట,మనంన్యూస్:డిజిటల్ ప్రొడక్షన్ ప్రింటింగ్ వ్యాపారంలో దిగ్గజంగా నిలుస్తోన్న కొనికా మినోల్టా బిజినెస్ సొల్యూషన్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ దేశవ్యాప్తంగా బ్రాండ్ మార్కెటింగ్ చేసేందుకు మరోసారి ముందుకొచ్చింది.మెట్రో రైళ్లలో క్యాంపెయినింగ్ చేసేందుకు నిర్ణయించుకుంది.ఈ మేరకు హైదరాబాద్, దిల్లీ, ముంబయి, బెంగళూరు,చెన్నై మరియు కలకత్తా వంటి ఆరు నగరాలను ఎంచుకుంది.ఈ ఏడాది ప్రారంభంలో దిల్లీ,ముంబయిలో జరిపిన క్యాంపెయిన్ విజయవంతం అయినందున రెండో సారి తమ బ్రాండ్ మార్కెటింగ్ చేసేందుకు సిద్ధమైంది.తాము ఎంచుకున్న ఆరు సిటీల్లోని 7 మెట్రో రైళ్లను ఈ క్యాంపెయిన్ లో భాగం చేయనుంది. జూన్ 23న దిల్లీ మరియు ముంబయిలో రెండో దఫా క్యాంపెయిన్ ప్రారంభించి మిగతా నగరాల్లో కొనసాగించనుంది.కొనికా మినోల్టా బిజినెస్ సొల్యూషన్స్ మేనేజింగ్ డైరెక్టర్ కట్సుహిసా అన్సారి మాట్లాడుతూ ఈ బ్రాండింగ్ క్యాంపెయిన్ ద్వారా దేశంలోని మెట్రో నగరాల్లో సరికొత్త బ్రాండింగ్ కు బాటలు వేస్తున్నామని,తాము బ్రాండింగ్ చేసేందుకు ఎంచుకున్న ప్రతీ ట్రైన్,మొబైల్ షో కేస్ లా అందంగా కనిపించనుందని, వినియోగదారులకు,వ్యాపార భాగస్వాములకు భారత్ లో మేము మరింత విస్తరించబోతున్నామనే సంకేతాన్ని ఇస్తుందన్నారు.భవిష్యత్తు వ్యాపార అవసరాలకు అనుగుణంగా,మరింత సాంకేతికతతో ముందుకు వస్తున్నాం అనే విషయం అర్థమవుతుందని అన్నారు.డిజిటల్ ప్రింటింగ్ కు ప్రాధాన్యం పెరుగుతున్న నేపథ్యంలో కొనికా మినోల్టాకు కూడా మరింత ప్రాధాన్యం పెరుగుతోందని,ఎన్నో లక్షల మందికి,వ్యాపారస్థుల నమ్మకాన్ని నిలపడంలో కొనికా సంస్థ కృషి చేస్తూ ముందడుగు వేస్తోందన్నారు.

## బ్రెయిన్ ట్యూమర్ కనుగొనడంలో విప్లవాత్మక పరిశోధన చేసిన కెఎల్హెచ్ స్కాలర్‌కు డాక్టరేట్

బంజారాహిల్స్,మనంన్యూస్: కెఎల్హెచ్ అజీజ్నగర్ క్యాంపస్లోని ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ (ఈసీఈ) విభాగానికి చెందిన పరిశోధనా స్కాలర్,ఎ.వినీష కెఎల్ డీమ్డ్ టు బి యూనివర్సిటీ నుండి డాక్టరేట్ డిగ్రీని అందుకున్నారు.మెడికల్ ఇమేజ్ ప్రాసెసింగ్ రంగంలో ఆమె చేసిన అత్యుత్తమ పరిశోధనకు ఈ డిగ్రీ ప్రదానం చేయబడింది.అధునాతన డీప్ లెర్నింగ్ టెక్నిక్లను ఉపయోగించి బ్రెయిన్ ట్యూమర్ను సమర్థవంతంగా కనుగొని,వర్గీకరించే అల్గోరిథం అభివృద్ధిపై వినీష ప్రధానంగా దృష్టి సారించారు.కెఎల్హెచ్ అజీజ్నగర్లోని అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ రవి బోడా పర్యవేక్షణలో, 'డీప్ లెర్నింగ్ పద్ధతులు ఉపయోగించి సమర్థవంతమైన రీతిలో బ్రెయిన్ ట్యూమర్ను కనుగొనటం, క్లాసిఫికేషన్ అల్గోరిథం అభివృద్ధి' అనే అంశంపై వినీష తన పరిశోధనను నిర్వహించారు.ఆమె పరిశోధనలో కన్వల్యూషనల్ బ్లాక్ అటెన్షన్ మాడ్యూల్ (సీబీఏఎం),స్పేషియల్ పిరమిడ్ పూలింగ్ ఫాస్ట్ లను ఫైన్ ట్యూన్డ్ ఆర్కిటెక్చర్లో అనుసంధానించడం ద్వారా మెదడు ఎంఆర్ఐ చిత్రాల నుంచి గ్లియోమా,మెనింగియోమా,పిట్యూటరీ కణితులను ఖచ్చితంగా గుర్తించారు.ఇది 99.5 శాతం అసాధారణ ఖచ్చితత్వాన్ని సాధించింది.ఈ పరిశోధనకు కెఎల్హెచ్ అజీజ్నగర్లోని అత్యాధునిక సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ మద్దతు లభించింది.వినీష కృషికి వైస్-ఛాన్సలర్,కెఎల్ డీమ్డ్ టు బి యూనివర్సిటీ,పరిశోధన అండ్ అభివృద్ధి డీన్ లు హృదయపూర్వక అభినందనలు తెలిపారు.కెఎల్హెచ్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.రామ కృష్ణ,ఈసీఈ విభాగం అధిపతి డాక్టర్ బి.అనిల్ కుమార్,అసోసియేట్ డీన్ (ఆర్ అండ్ డి) డాక్టర్ శ్రీధర్ గుండేకారి,ఆర్ అండ్ డి బృందం,అధ్యాపకులు వినీషను ప్రశంసించారు.



# జూలై 9న జరిగే దేశ వ్యాప్త సమ్మెలో పాల్గొని విజయవంతం చేయాలి

**వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తమ్మినేని వీరభద్రం**




ఇబ్రహీంపట్నం జూలై 7 (మనం న్యూస్): జులై 9న జరిగే దేశవ్యాప్త సమ్మెలో కార్మిక, కర్షకులుపెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తమ్మినేని వీరభద్రం పిలుపునిచ్చారు. ప్రజా సంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో సోమవారం జిల్లా స్థాయి సమావేశం ఇబ్రహీంపట్నం పాషా, నరహరి స్మారక కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తమ్మినేని వీరభద్రం మాట్లాడుతూ కార్మికులు పోరాడి సాధించిన 29 కార్మిక చట్టాలను కాలరాస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన 4 లేబర్ కోడ్ లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ లేబర్ కోడ్స్ ద్వారా కార్మికులకు తీవ్ర నష్టం కలిగిస్తుందన్నారు. ఉద్యోగ భద్రతకు విఘాతం కలుగుతుంది. 8గంటల పని దినాలను 12 గంటలకు పెంచడం సరికాదు. కనీస వేతనాలు పెరిగిన ధరలకు అనుగుణంగా ఇవ్వాలి. ఈఎస్, పీఎఫ్ సౌకర్యాలు కల్పించకుండా కార్మికులతో వెట్టిచాకిరి చేయించుకుంటున్నారు. రైతులకు కనీసం మద్దతు ధర అమలు చేయాలి. ఢిల్లీలో రైతుల చేసినా పోరాటానికి దిగివచ్చిన కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ పనికి నిధులు కేటాయించాలి. 200 రోజుల పని దినాలు పెంచి 600 కూలీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. దేశానికి అన్నం పెట్టే వ్యవసాయ కూలీలకు కూలి వేతన చట్టాలు తీసుకురావాలన్నారు. మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలపై అత్యాచారాలు పెరిగాయని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలపై జరుగుతున్న అత్యాచారాలను అరికట్టడంలో తగిన చర్యలు చేపట్టాలన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి ఇచ్చిన హామీలు అమలు కావడం లేదు. ప్రతి మహిళకు 2500 మహిళా సాధికారిక అమలుకు నోచుకోవడం లేదు. కళ్యాణ లక్ష్మీకి, గృహలక్ష్మి నిధులు కేటాయించాలన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను కారు చౌకగా ప్రవేటు సంస్థలకు కట్టబెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మతాల మధ్య విద్వేషాలు పెంచి కేంద్ర ప్రభుత్వం తమ పబ్బం గడుపుకుంటుందన్నారు. కార్మికులకు, కర్షకులకు నష్టం కలిగించే ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ఎండగట్టే విధంగా జులై 9న జరిగే దేశవ్యాప్త సమ్మెలో కార్మికులు, కర్షకులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్, ప్రజా సంఘాల నాయకులు పగడాల యాదయ్య ,చంద్రమోహన్, మధుసూదన్ రెడ్డి, కందుకూరి జగన్, సుమలత, కవిత, ప్రకాష్ కరాత్, శంకర్, పంది జగన్, గణేష్, విజయమ్మ, సామేల్, ప్రణయ్, నరసింహ, అంజయ్య, రామచందర్, జంగయ్య బుగ్గ రాములు ఎల్లేశ, సప్ప తదితరులు పాల్గొన్నారు...

# పర్మిషన్ లేని ఐదు అంతస్తుల బహుళ నిర్మాణం

**బడా బాబుల అండదండలతో అక్రమ నిర్మాణం**



ఘట్కేసర్ జూలై 07 (మనం న్యూస్): మేడ్చల్ జిల్లా.. ఘట్కేసర్.. పోచారం మున్సిపల్ పరిధి కొర్రెముల బాలాజీ నగర్ లో పర్మిషన్ లేని బహుళ అంతస్తుల నిర్మాణం. బడా బాబుల అండదండలతో భారీ అక్రమ నిర్మాణం. పెద్ద మొత్తంలో ముడుపులు ముట్టాయని ఆరోపణలు వినిపిస్తున్నాయి అందుకే అటువైపు కన్నెత్తి చూడని మున్సిపల్ అధికారులు. ఇంత పెద్ద అక్రమ నిర్మాణానికి ఇంత వరకు నోటీసులు జారీ చేయని మున్సిపల్ అధికారులు. అందుకే అటువైపు కన్నెత్తి చూడని మున్సిపల్ అధికారులు. అధికారుల చేతివాటం ప్రభుత్వ ఆదాయానికి భారీ గండి. పర్మిషన్ జి ప్లస్ టు కట్టేది ఐదు అంతస్తుల భవనం. లక్షల్లో పెద్ద ఎత్తున ముడుపులు తీసుకున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇకనైనా అధికారులు స్పందించి పర్మిషన్ లేని బహుళ అంతస్తుల నిర్మాణంపై చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు..



# మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

**అందజేసిన గ్రామ సర్పంచ్ హైమావతి రమేష్ ఉప్పల చారిటబుల్ ట్రస్ట్**

(మనం జులై07/తలకొండపల్లి): రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధిలోని వెంకట్రావుపేట్ గ్రామానికి చెందిన కల్వకోలు చంద్రయ్య సోమవారం అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. గ్రామ మాజీ సర్పంచ్ కించ హైమావతి రమేష్ ద్వారా విషయం తెలుసుకున్న ₹ఉప్పల చారిటబుల్ ట్రస్టు చైర్మన్ మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ₹3000వేల రూపాయలు,మాజీ సర్పంచ్ 2000 వేలు (మొత్తం ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.

ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ హైమావతి రమేష్,బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు రాజు,పాండురంగయ్య తోట శ్రీనివాస్,ఎండి జాంగిర్,పిప్పళ్ళ శ్రీశైలం,కానుగుల సత్యనారాయణ,జంగయ్య, ఎల్లయ్య,గ్రామ పెద్దలు నాయకులు తదితరులు పాల్గొన్నారు

# యమహా రేజెడ్ఆర్ 125 ఎఫ్ఐ హైబ్రిడ్‌పై భారీ ఆఫర్లు

జూబ్లీహిల్స్,మనంన్యూస్: యమహా మోటార్ కంపెనీ లిమిటెడ్ తన 70వ వ్యవస్థాపక దినోత్సవాన్ని జరుపుకుంటోంది.ఇది ఆవిష్కరణ,పనితీరు,రైడింగ్ ఉత్సాహాన్ని ప్రపంచవ్యాప్తంగా అందించిన సుదీర్ఘ ప్రయాణంలో ఒక ముఖ్యమైన మైలురాయిగా సంస్థ పేర్కొంది.ఈ విషయమై సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ ప్రారంభమైనప్పటి నుంచి యమహా తన ఛాలెంజర్ స్ఫూర్తికి కట్టుబడి ఇంజనీరింగ్ నైపుణ్యాన్ని,మొబిలిటీ పట్ల మక్కువను మిళితం చేసి లక్షలాది మందిని ప్రేరేపించిందన్నారు.ఈ ప్రత్యేక సందర్భాన్ని పురస్కరించుకుని,ఇండియా యమహా మోటార్ తన ప్రసిద్ధ రేజెడ్ఆర్ 125 ఎఫ్ఐ హైబ్రిడ్,రేజెడ్ఆర్ 125 ఎఫ్ఐ హైబ్రిడ్ స్ట్రీట్ ర్యాలీ మోడళ్లపై రూ.7,000 ఎక్స్-షోరూమ్ ప్రైస్ బెనిఫిట్ను అందిస్తోందన్నారు.ఈ పరిమిత-కాల ఆఫర్ ద్వారా కస్టమర్లు ఇప్పుడు తుది ఆన్-రోడ్ ధరపై రూ.10,000 వరకు ఆదా చేసుకోవచ్చని చెప్పారు. ఈ ఆఫర్లో యమహా 10 సంవత్సరాల 'టోటల్ వారంటీ' కూడా ఉందనీ, ఇందులో 2 సంవత్సరాల ప్రామాణిక వారంటీ, 8 సంవత్సరాల పొడిగించిన వారంటీ ఉంటాయనీ వివరించారు.ఇది 1,00,000 కిలో మీటర్ల వరకు వరకు ఫ్యూయల్ ఇంజెక్షన్ సిస్టమ్తో సహా కీలకమైన ఇంజిన్, ఎలక్ట్రికల్ భాగాలను కవర్ చేస్తుందన్నారు.ఈ వారంటీ తదుపరి యజమానులకు కూడా బదిలీ చేయబడుతుందని,ఇది ఉత్పత్తి మన్నికపై యమహాకున్న విశ్వాసాన్ని ప్రతిబింబిస్తుందనీ చెప్పుకొచ్చారు.రేజెడ్ఆర్ 125 ఎఫ్ఐ హైబ్రిడ్ 125సీసీ ఎఫ్ఐ బ్లూ కోర్ ఇంజిన్తో వస్తుందన్నారు.ఇది మెరుగైన యాక్సిలరేషన్,ఇంధన సామర్థ్యాన్ని అందిస్తుందనీ,స్మార్ట్ మోటార్ జనరేటర్,ఈ20 ఇంధన అనుకూలత,21-లీటర్ల అండర్-సీట్ స్టోరేజ్,ఫ్రంట్ టెలిస్కోపిక్ సస్పెన్షన్,సైడ్ స్టాండ్ ఇంజిన్ కట్-ఆఫ్ స్విచ్,ఆటోమేటిక్ స్టాప్-అండ్-స్టార్ట్ సిస్టమ్,వై-కనెక్ట్ బ్లూటూత్ కనెక్టివిటీతో కూడిన పూర్తిగా డిజిటల్ ఇన్స్ట్రుమెంట్ క్లస్టర్ వంటి లక్షణాలతో ఇది నేటి పట్టణ రైడర్ల అవసరాలను తీర్చడానికి రూపొందించ బడిందన్నారు. యమహా తన కస్టమర్ల నమ్మకాన్ని, 70 సంవత్సరాల విశిష్ట వారసత్వాన్ని గౌరవిస్తూ కొత్త సవాళ్లను స్వీకరిస్తూనే ఉంటుందని ప్రకటించారు.




# మక్తమాధారంలో ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం

కడ్తాల్ , జులై 07 ( మనం, న్యూస్ ) : రంగారెడ్డి జిల్లా కడ్తాల్ మండలం మక్త మాదారం గ్రామంలో గ్రామ మాజీ సర్పంచ్ సులోచన సాయిలు ఆధ్వర్యంలో సోమవారం ఎమ్మార్పీఎస్ ఆవిర్భవ దినోత్సవం,అదే విధంగా మందకృష్ణ



మాదిగ జన్మదిన వేడుకలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన మాజీ జడ్పిటిసి దశరథ్ నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు నరసింహ, ఎమ్మార్పీఎస్ నాయకులు, వివిధ కులాల సంఘాల నాయకుల సమక్షంలో ఎమ్మార్పీఎస్ జెండా ఎగరేశారు. అదేవిధంగా స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ సులోచన సాయిలు మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ స్థాపించిన నాటి నుంచి ప్రజలకు సమాజానికి చేసినటువంటి పనులను సాధించిన విజయాలను గుర్తు చేసుకోవడం జరిగింది. అదే విధంగా గత 30 ఏళ్లుగా ఉద్యమానికి సహకరించినటువంటి వాళ్లకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదములు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు దేవేందర్, బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, మాజీ ఉప సర్పంచ్ బండి గణేష్, మాజీ ఎంపిటిసిలు మంజుల చంద్రమౌళి, ప్రియా రమేష్ నాయక్, కిసాన్ సెల్ బాల్ రాజ్, రిపోర్టర్ రామకృష్ణ, ఉపాధ్యక్షులు మహేష్, మాజీ వార్డ్ మెంబర్స్ యాదగిరి, మహేష్ గౌడ్, జెనిల్ కుమార్, మహేష్ గౌడ్, గ్రామస్తులు సత్యనారాయణ గౌడ్, జంగయ్య, యాదయ్య, మహేందర్, మహేష్, శివా, చందు, అంజయ్య, మహిళలు, గ్రామస్తులు, పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## జన శిక్షణ సంస్థ ఆధ్వర్యంలో ఉచిత టైలరింగ్ శిక్షణ కార్యక్రమం

ఇబ్రహీంపట్నం జులై 7 (మనం న్యూస్): జన శిక్షణ సంస్థ రంగారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో సోమవారం ఉచిత టైలరింగ్ శిక్షణ తరగతులు ఇబ్రహీంపట్నం మండలం రాయపోలు గ్రామపంచాయతీ కార్యాలయంలో సంస్థ డైరెక్టర్ రామ్మోహన్, పంచాయతీ సెక్రెటరీ అలివేలు, గ్రామ మాజీ సర్పంచ్ బలవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా సంస్థ డైరెక్టర్ రామ్మోహన్ మాట్లాడుతూ... సంస్థ డైరెక్టర్ సంస్థ ముఖ్య ఉద్దేశం సర్టిఫికెట్ యొక్క ప్రాముఖ్యత గురించి వివరించారు అలాగే శిక్షణ తరగతి ఎలాంటి అవకాశాలు వ్యాపారం మెలకువల గురించి వివరించారు. ప్రతిరోజు మూడు గంటల ఈ శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మహిళలంతా ఇలాంటి ఉచిత శిక్షణ కార్యక్రమాల ద్వారా శిక్షణ పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రోగ్రాం ఆఫీసర్ స్వప్న, ఫీల్ కోఆర్డినేటర్ అంజలి, అంగన్వాడీ టీచర్ భారతమ్మ, టైలరింగ్ ఇన్స్ట్రక్షన్ రేణుక, తదితరులు పాల్గొన్నారు...

## వైద్యంలో నూతన యుగానికి ఆర్థ్రెక్స్ సీనర్జీ విజన్

ఖైరతాబాద్,మనంన్యూస్: జాయింట్ సర్జరీల కోసం రూపొందించిన అత్యాధునిక శస్త్రచికిత్స చిత్రం పరికరం ఆర్థ్రెక్స్ సీనర్జీ విజన్ భారతదేశంలో ప్రారంభమైంది.హైదరాబాద్ లోని కిమ్స్ సన్షైన్ హాస్పిటల్,అగస్త్య హాస్పిటల్,మంగళూరులోని తేజస్విని హాస్పిటల్లలో మొట్టమొదటి మూడు యంత్రాలు అమర్చబడ్డాయి.ఇది నిజసమయ 4కె హై డెఫినిషన్ చిత్రాలను అందిస్తూ శస్త్రచికిత్సలో నాణ్యత,భద్రత,రోగి సంరక్షణలో విప్లవాత్మక మార్పును తీసుకొస్తోంది.హెచ్డీఆర్ పానోస్కోప్, నానోవిజన్ వంటి ప్రపంచంలోనే ప్రథమ ఫీచర్లు ఉన్న ఈ వ్యవస్థ సర్జన్లకు అత్యున్నత స్పష్టత,తక్కువ రోగబాధలు,త్వరితమైన కోలుకునే అవకాశాన్ని అందిస్తోంది.భారతదేశ వైద్యంలో సాంకేతికతను ముందుకు నడిపించే దిశగా ఈ మూడు ఆసుపత్రుల డాక్టర్లు కీలకంగా వ్యవహరిస్తున్నారు.

## ఇంజినీరింగ్ కాలేజీల్లో అధిక ఫీజుల వసూలుపై ఎన్ఎస్యుఐ ఆందోళన

కేపీహెచ్బీ కాలనీ, మనం న్యూస్ : ఇంజినీరింగ్ కళాశాలల్లో అధిక ఫీజుల వసూలుపై ఎన్ఎస్యూఐ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. రాష్ట్ర ఎన్ఎస్యూఐ అధ్యక్షుడు వెంకటస్వామి ఆదేశాల మేరకు రాష్ట్ర ఎన్ఎస్యూఐ నాయకులు రాకేష్, జేఎన్టీయూహెచ్ ఎన్ఎస్యూఐ నాయకులు సన్నీ ఇమాన్యుల్, సలీం సోమవారం జేఎన్టీయూ రిజిస్ట్రార్ కె. వెంకటేశ్వర్రావును కలిశారు. అధిక ఫీజులు వసూలు చేస్తున్న ఇంజినీరింగ్ కళాశాలలపై చర్యలు తీసుకోవాలని, విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ కార్యవర్గ సభ్యులు ప్రసాద్ నాయక్, రాంచరణ్, సలీమ్, అరవింద్, పవన్, శివ, అభిషేక్, సృజన్, చరిత్, చేతన్, సిద్ధార్థ్, మణికంఠ పాల్గొన్నారు.



# లబ్ధిదారుల మోముల్లో చిరునవ్వులు

### రూ. 31.99 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే వివేకానంద్



కుత్బుల్లాపూర్, మనం న్యూస్ : నియోజకవర్గంలోని అర్హులైన నిరుపేదలందరికీ ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) అందజేస్తూ ఆదుకుంటున్నామని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ అన్నారు. సోమవారం చింతల్లోని ఎమ్మెల్యే కార్యాలయంలో మొత్తం 83 మంది లబ్ధిదారులకు రూ.31,99,500 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఆయన పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న వారికి ప్రభుత్వం తరఫున ఈ ఆర్థిక సాయం ఎంతో అవసరమవుతుందని, ప్రతి ఒక్క లబ్ధిదారునికి సమయానికి ఈ సాయం అందేలా చూస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో వివిధ డివిజన్లకు చెందిన లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు. 125 డివిజన్ నుంచి 7 మంది లబ్ధిదారులకు రూ.2,56,000 అందజేశారు. ఈ కార్యక్రమంలో పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, సీనియర్ అడ్వకేట్ కమలాకర్, నవాబ్ భాయ్, ఇబ్రహీం ఖాన్, చిన్నా చౌదరి, శివ నాయక్, ప్రసాద్, మహేష్, మహిళా నాయకురాలు వినోదా తదితరులు పాల్గొన్నారు. 126 డివిజన్ నుంచి 7 మంది లబ్ధిదారులకు రూ.3,47,000 పంపిణీ చేశారు. కార్పొరేటర్ జగన్, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, నాయకులు మెట్ల శ్రీను తదితరులు పాల్గొన్నారు. 127 డివిజన్ నుంచి 5 మంది లబ్ధిదారులకు రూ.76,500 అందజేశారు. కార్పొరేటర్ విజయ్ శేఖర్ గౌడ్, సీనియర్ నాయకులు సుధాకర్, ఓంకార్ రెడ్డి, క్రాంతి యాదవ్, కార్తీక్ గౌడ్, సతీష్ గట్టోజీ, తేజా యాదవ్ పాల్గొన్నారు. 128 డివిజన్ నుంచి 4 మంది లబ్ధిదారులకు రూ.1,14,500 అందజేశారు. సీనియర్ నాయకులు మహమ్మద్ రఫీక్, ఆకుల ప్రభాకర్ గుప్త, కెపి.వెంకటేష్, బండారు వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. 129 డివిజన్ నుంచి 8 మంది లబ్ధిదారులకు రూ.3,09,000 పంపిణీ చేశారు. కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, హెచ్ఏఎల్ బషీర్ తదితరులు పాల్గొన్నారు. 130 డివిజన్ నుంచి 9 మంది లబ్ధిదారులకు రూ.3,39,000 అందజేశారు. మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, నాయకులు రాజ్ కుమార్, దుర్గా రావు, శేషా చారి, నూక రాజు, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. 131 డివిజన్ నుంచి 8 మంది లబ్ధిదారులకు రూ.4,18,500 అందజేశారు. మాజీ కార్పొరేటర్ కె.ఎం.గౌరీష్, నార్లకంటి బాలయ్య, బొంబాయి శ్రీను తదితరులు పాల్గొన్నారు. 132 డివిజన్ నుంచి 13 మంది లబ్ధిదారులకు రూ.4,96,000 అందజేశారు. కుంట సిద్ధిరాములు, సుధాకర్ గౌడ్, జ్ఞానేశ్వర్ ముదిరాజ్, నరేందర్ రెడ్డి, సమ్మయ్య నేత, సంపత్ గౌడ్, యేసు, ఎల్లా గౌడ్, ఆటో బలరాం, అరుణా రెడ్డి, విజయ్ హరీష్ తదితరులు పాల్గొన్నారు. నిజాంపేట కార్పొరేషన్ నుంచి 4 మంది లబ్ధిదారులకు రూ.1,82,000 పంపిణీ చేశారు. మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, మాజీ కార్పొరేటర్లు రవి కిరణ్, గాజుల సుజాత పాల్గొన్నారు. దుండిగల్, కొంపల్లి మున్సిపాలిటీ, ఇతర ప్రాంతాల నుంచి 18 మంది లబ్ధిదారులకు రూ.6,61,000 అందజేశారు. మాజీ ఎంపీపీ సన్న కవితా శ్రీశైలం యాదవ్ పాల్గొన్నారు.



## సబ్బండ వర్గాలకు అండగా మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి

### ఎమ్మార్పీఎస్ నాయకులు

జగద్గిరిగుట్ట, మనం న్యూస్ : బడుగు బలహీన వర్గాల కు అండగా మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎమ్మార్పీఎస్) పనిచేస్తుందని ఎమ్మార్పీఎస్ నాయకులు అన్నారు. సోమవారం కుత్బుల్లాపూర్ నియోజక వర్గం జగద్గిరిగుట్ట డివిజన్ బస్టాండ్ ప్రాంతంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా ఆర్టీసీ విభాగం మాదిగ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఛైర్మన్ వల్లూరి బాబు మాదిగ ఎమ్మార్పీఎస్ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఉన్న రిజర్వేషన్లను పంచుకోవడమే కాకుండా, రిజర్వేషన్లను పెంచుకోవడానికి పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఎమ్మార్పీఎస్ కేవలం మాదిగ కులానికే కాకుండా సబ్బండ వర్గాలకు పనిచేస్తుందని స్పష్టం చేశారు. ఎమ్మార్పీఎస్ తెలంగాణ రాష్ట్రంలోనే కాకుండా భారతదేశంలో అన్ని రాష్ట్రాలలో ఏర్పాటయిందని, దీనికంత కృషి ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు, పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగకే దక్కుతుందని ఆయన పేర్కొన్నారు.అనంతరం మాదిగ జర్నలిస్ట్ ఫోరం నాయకులు డప్పు రామస్వామి, ఎర్ర యాకన్న మాట్లాడుతూ, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఈదుముడి గ్రామంలో స్థాపించిన ఎమ్మార్పీఎస్ నేడు దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలలో జెండా రెపరెపలాడుతుందని గుర్తు చేశారు. మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి పోరాటం వల్లే ఈరోజు ఆరోగ్యశ్రీ, వికలాంగులకు పెన్షన్, వితంతువులకు పెన్షన్, అనేక కుటుంబాలకు సామాజిక న్యాయం జరుగుతుందని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు, దళిత రత్న అవార్డు గ్రహీత బండ మహేందర్, దౌపాటి మల్లేష్, ఎర్ర వీరన్న, ఎర్ర సైదులు, అనిల్, ప్రభాకర్, చిప్పలపల్లి బాబురావు, బాబు, మాదిగ జర్నలిస్ట్ ఫోరం మేడ్చల్ జిల్లా కన్వీనర్ జోగు వెంకట్, స్వామి దాస్, రామకృష్ణ, బాలాజీ మాదిగ, దౌపాటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## జీడిమెట్ల పోలీసుల మెగా ఆపరేషన్

### రూ. 17 లక్షల విలువైన 72 సెల్ఫోన్లు స్వాధీనం

జీడిమెట్ల, మనం న్యూస్ : నగరంలో పోగొట్టుకున్న, దొంగిలించబడిన సెల్ఫోన్ల రికవరీలో జీడిమెట్ల పోలీసులు భారీ విజయం సాధించారు. బాలానగర్ పరిధిలో ప్రత్యేక ఆపరేషన్ చేపట్టి, సుమారు రూ. 16.70 లక్షల విలువైన 72 స్మార్ట్ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి, చాకచక్యంగా ఈ ఆపరేషన్ను విజయవంతం చేశారు. ఈ రికవరీ ఆపరేషన్లో కానిస్టేబుల్ స్థాయి సిబ్బంది నుంచి ఉన్నతాధికారుల వరకు సమష్టిగా పనిచేశారు. అందిన ప్రతి ఫిర్యాదును తీవ్రంగా పరిగణించి, ప్రత్యేక బృందాలు రంగంలోకి దిగాయి. పోయిన ఫోన్ల ఐఎంఈఐ నంబర్ల ఆధారంగా దర్యాప్తు ముమ్మరం చేశాయి. ఆపరేషన్ తీరుతెన్నులపై జీడిమెట్ల సీఐ మల్లేష్ మాట్లాడుతూ 'సెల్ఫోన్ పోగొట్టుకున్న బాధితులు వెంటనే కేంద్ర ప్రభుత్వ 'సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్' పోర్టల్లో లేదా నేరుగా పోలీస్ స్టేషన్లో ఐఎంఈఐ నంబరుతో ఫిర్యాదు చేయాలి. ఆ ఫిర్యాదు ఆధారంగా ఫోన్ను తక్షణమే బ్లాక్ చేయడం జరుగుతుంది. దీనివల్ల ఫోన్లోని సమాచారం దుర్వినియోగం కాకుండా అడ్డుకోవచ్చు,' అని తెలిపారు.'బ్లాక్ అయిన ఫోన్లో ఎవరైనా కొత్త సిమ్ వేసి వాడటానికి ప్రయత్నిస్తే, ఆ సమాచారం వెంటనే మాకు అందుతుంది. ఆ సాంకేతిక సంకేతాల ఆధారంగా ఫోన్ ఎక్కడుందో గుర్తించి, దాన్ని స్వాధీనం చేసుకుంటాం. ఈ విధానంలోనే 72 ఫోన్లను ట్రేస్ చేశాం,' అని ఆయన వివరించారు.స్వాధీనం చేసుకున్న ఫోన్లకు సంబంధించి, అసలు యజమానులకు వారు ఫిర్యాదులో నమోదు చేసిన ప్రత్యామ్నాయ ఫోన్ నంబరుకు పోలీసుల నుంచి సందేశం పంపుతామని సీఐ తెలిపారు. సందేశం అందుకున్న వారు పోలీస్ స్టేషన్కు వచ్చి, తగిన ఆధారాలు సమర్పించి తమ ఫోన్ను పొందవచ్చు. ముఖ్యంగా, ఫోన్ తీసుకుని వెళ్లేముందు పోలీస్ స్టేషన్లోనే దాన్ని 'అన్లాక్' చేయించుకోవాలని ఆయన సూచించారు. లేకపోతే ఆ ఫోన్ పనిచేయదని స్పష్టం చేశారు.



# పాల వ్యాపారి ఇంట్లో భారీ చోరీ...

## పక్కా ప్లాన్తో పాలుపంచుకున్న ముగ్గురు యువకులు అరెస్ట్




జీడిమెట్ల, మనం న్యూస్ : పాల వ్యాపారి ఇంట్లో జరిగిన భారీ చోరీ కేసును జీడిమెట్ల పోలీసులు ఛేదించారు. ఈ ఘటనలో బాధితుడి వద్ద పనిచేస్తున్న వ్యక్తితో పాటు మరో ఇద్దరు యువకులను అరెస్టు చేశారు. ఆన్లైన్ గేమింగ్ వ్యసనమే ఈ దొంగతనానికి ప్రధాన కారణమని పోలీసుల విచారణలో వెల్లడైంది.ఈనెల 3వ తేదీ రాత్రి 9 గంటల సమయంలో సంగమేశ్ అనే పాల వ్యాపారి జీడిమెట్ల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. తన ఇంట్లోని అల్మారాలో ఉంచిన వ్యాపారానికి సంబంధించిన మూడున్నర లక్షల రూపాయల నగదు, ఒక వివో ఫోన్ దొంగిలించబడ్డాయని ఆయన పేర్కొన్నారు. ఒక ఫంక్షన్కు వెళ్లాల్సి ఉండటంతో, ఇంటికి డోర్ లాక్ చేయకుండా పెట్టాలని తన కూతురికి చెప్పిన విషయాన్ని, తన వర్కర్ ఆసిఫ్ విన్నాడని ఫిర్యాదులో తెలిపారు.ఫిర్యాదు మేరకు జీడిమెట్ల పోలీసులు క్రైమ్ నంబర్ 656/2025, సెక్షన్ 305 బీఎన్ఎస్ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. సీసీ కెమెరాల ఆధారంగా ఆ ప్రాంతంలో కూలంకషంగా పరిశీలించారు. దాదాపు 130 కెమెరాలను, 5 కిలోమీటర్ల పరిధిలో క్షుణ్ణంగా తనిఖీ చేయగా, ఈ దొంగతనంలో ముగ్గురు వ్యక్తులు పాలుపంచుకున్నట్లు గుర్తించారు.దర్యాప్తులో తేలిన వివరాల ప్రకారం, ఈ దొంగతనానికి ప్రధాన సూత్రధారి మహమ్మద్ ఆసిఫ్ (ఎ1). ఇతడు చాలా సంవత్సరాలుగా బాధితుడి వద్ద పనిచేస్తున్నాడు. తనతో పాటు మహమ్మద్ ఆసిఫ్ (ఎ2), మహమ్మద్ అమీర్ (ఎ3) అనే తన ఇద్దరు మిత్రుల సహాయంతో ఈ నేరానికి పాల్పడ్డాడు. దొంగిలించిన డబ్బులను నిందితులు పంచుకున్నారు. ఈ దొంగతనానికి కారణాలను పోలీసులు విశ్లేషించారు. అమీర్ తీవ్ర ఆర్థిక సమస్యల్లో ఉన్నాడని, మిగతా ఇద్దరు ఆన్లైన్ గేమింగ్కు బానిసలైనట్లు విచారణలో వెల్లడైంది.పోలీసులు నిందితుల నుంచి దొంగిలించబడిన వివో ఫోన్తో పాటు రూ. 2,15,000 నగదును రికవరీ చేశారు. మిగిలిన డబ్బులను ఆన్లైన్ గేమింగ్లో పెట్టినట్లు ఆధారాలు సేకరించారు. దొంగిలించిన సొత్తుతో పాటు ఒక శాంసంగ్ మొబైల్, ఒక సుజుకి బైక్ను కూడా స్వాధీనం చేసుకున్నారు.ఇలాంటి ఆన్లైన్ గేమింగ్ వ్యసనాలకు అలవాటు పడి యువత తప్పుదోవ పడుతోందని పోలీసులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కేసును చాకచక్యంగా ఛేదించి, నిందితులను పట్టుకొని, చోరీ సొత్తును రికవరీ చేసిన జీడిమెట్ల క్రైమ్ టీం డిఐ కనకయ్య, డీ ఎస్ ఐ శ్యాం బాబు, వారి బృందాన్ని పోలీసులు అభినందించారు.



# దుండిగల్ ప్రభుత్వ భూమిపై కబ్జాదారుల కన్ను

## తహసీల్దార్కు మాజీ కౌన్సిలర్ ఫిర్యాదు

కుత్బుల్లాపూర్, మనం న్యూస్ : కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ భూమిని కబ్జాదారులు పగటిపూట ఆక్రమించి నిర్మాణాలు చేపడుతున్నారని సోమవారం దుండిగల్ మాజీ కౌన్సిలర్ శంకర్ నాయక్ తహసీల్దార్ మతిన్కు ఫిర్యాదు చేశారు. దుండిగల్ గ్రామ రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 684లో ఈ అక్రమాలు జరుగుతున్నాయని ఆయన ఆరోపించారు.తాము ఐదేళ్ల క్రితం 1000 గజాల స్థలాన్ని తాండా ప్రజల అవసరాల కోసం మల్టీపర్పస్ కమ్యూనిటీ ఫంక్షన్ హాల్ నిర్మాణం కోసం దరఖాస్తు చేసుకుంటే ఇప్పటివరకు కేటాయించలేదని శంకర్ నాయక్ గుర్తుచేశారు. కానీ, అదే ప్రభుత్వ భూమిని కబ్జాదారులు తప్పుడు పత్రాలు సృష్టించి నిర్మాణాలు చేపడుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వ భూమిని నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేటు వ్యక్తులు ఆక్రమిస్తున్నారని, వారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. దుండిగల్, జిన్నారం సరిహద్దులు స్పష్టంగా తేలేవరకు సర్వే నంబర్ 684లోని 425.24 ఎకరాల భూమిలో ఎలాంటి నిర్మాణాలు చేపట్టకుండా చూడాలని, అలాగే ఆ భూమికి సరిహద్దులు ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రవీందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవం

## మంద కృష్ణ మాదిగకు జన్మదిన వేడుకలు

కుత్బుల్లాపూర్, మనం న్యూస్ : ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవాన్ని కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని మున్సిపల్ సర్కిల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జెండాను రాష్ట్ర నాయకుడు, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కో-ఇంచార్జ్ మునిరాతి అరుణ్ కుమార్ మాదిగ ఆవిష్కరించాడు.అలాగే, పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ 60వ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మేడ్చల్ జిల్లా అధికార ప్రతినిధి సిలువేరు శ్రీనివాస్ మాదిగ, మేడ్చల్ జిల్లా ఎమ్మార్పీఎస్ ఉపాధ్యక్షుడు రాస మల్ల యాదగిరి మాదిగ, కూకట్పల్లి ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ముత్యాపాక శ్రీనివాస్ మాదిగ, ఇస్రాం రమేష్ మాదిగ, సంఘీ మహేష్, జిల్లా మహిళా నాయకురాలు నడిమి దొడ్డి సలోమి మాదిగ, మహేశ్వరి, రామడుగు సిద్దయ్య, ఇందూరం తిరుపతి, బూరు రవి, గడ్డం కురుమయ్య, భూమయ్య, కనుమూరి కురుమయ్య, లక్ష్మి, సరూప, వనజ తదితరులు పాల్గొన్నారు.

# కుత్బుల్లాపూర్లో అక్రమ నిర్మాణాల జోరు

## అధికారుల నిర్లక్ష్యంపై విమర్శలు



కుత్బుల్లాపూర్, మనం న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, 25 సర్కిల్ పరిధిలోని మయూరి బార్ వెనుక భారీ అక్రమ షెడ్ల నిర్మాణాలు నిరాటంకంగా కొనసాగుతున్నాయి. అయినా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు తీవ్ర విమర్శలు చేస్తున్నారు. జీహెచ్ఎంసీ అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.మున్సిపాలిటీ పరిధిలో ఏ నిర్మాణం చేపట్టాలన్నా అనుమతులు తప్పనిసరి. కానీ, అక్రమార్కులకు మాత్రం నిబంధనలు వర్తించడం లేదు. మున్సిపల్ అధికారుల అండదండలతోనే ఎటువంటి ఆటంకం లేకుండా అక్రమ నిర్మాణాలు కొనసాగుతున్నాయని స్థానికులు చెబుతున్నారు. దీంతో మున్సిపాలిటీ ఆదాయానికి భారీగా గండి పడుతోంది. అక్రమ నిర్మాణాలు చేపడితే ఎంతటివారినైనా ఉపేక్షించేది లేదని అధికారులు చాలా సందర్భాల్లో చెప్పినప్పటికీ, మామూళ్లకు అలవాటు పడి వాటిని పట్టించుకోవడం లేదని విమర్శలు వస్తున్నాయి.అక్రమ నిర్మాణాలపై ఫిర్యాదులు చేస్తే అధికారులు కేవలం నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారు తప్ప, అక్రమ షెడ్లపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కనీసం అటువైపు కన్నెత్తి కూడా చూడటం లేదని వారి ఆవేదన.భారీ అక్రమ షెడ్ల నిర్మాణాలపై అధికారులను వివరణ కోరగా, కుత్బుల్లాపూర్ సర్కిల్ 25 మున్సిపాలిటీ పరిధిలోని మయూరి బార్ వెనుక అక్రమ నిర్మాణాలు జరుగుతున్న విషయం తమ దృష్టికి రాలేదంటూ దాటవేసే ప్రయత్నం చేశారు. ఎటు చూసినా నిబంధనలకు విరుద్ధంగా కట్టడాలు నిర్మించడం, వాటిపై అధికారులు మౌనం వహించడం స్థానికులకు ఆందోళన కలిగిస్తోంది. రాబోయే రోజుల్లో ఇలానే విచ్చలవిడిగా నిర్మాణాలు కొనసాగిస్తే భవిష్యత్ తరాలకు చాలా కష్టమవుతుందని వారు వాపోతున్నారు. ప్రతి ఒక్కరు నిర్మించాల్సిన దానికంటే ఒకటి రెండు అంతస్తులు ఎక్కువ నిర్మించి వాటిని అద్దెలకు ఇచ్చి డబ్బు సంపాదించడంపైనే మక్కువ చూపిస్తున్నారు.మయూరి బార్ వెనుక ప్రాంతంలో భారీ షెడ్ల నిర్మాణాలు జరుగుతున్నా, సంబంధిత మున్సిపల్ అధికారులు, టౌన్ ప్లానింగ్ విభాగం ఏమాత్రం స్పందించకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. ఇప్పటికైనా టౌన్ ప్లానింగ్ అధికారులు అక్రమ కట్టడాలపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# కుత్బుల్లాపూర్ మినీ ఇండియా

## కూన శ్రీశైలం గౌడ్ వ్యాఖ్యలు

కుత్బుల్లాపూర్, మనం న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం భారతదేశంలోని అన్ని జాతుల ప్రజల సమ్మేళనం, దీన్ని మినీ ఇండియా అనడం ఎంతో సంతోషాన్ని కలిగిస్తుందని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. షాపూర్ నగర్లోని తన నివాసం వద్ద ప్రజలను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్న సందర్భంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.రోజువారీ కార్యాచరణలో భాగంగా నియోజకవర్గం ప్రజలు తమ సమస్యలను విన్నవించుకోవడానికి కూన శ్రీశైలం గౌడ్ను కలిశారు. ఆయన వారి వినతులను సానుకూలంగా స్వీకరించి, పలు ఆహ్వానాలను అందుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన, కుత్బుల్లాపూర్ నిరుద్యోగులకు, నిరుపేదలకు ఉపాధి కల్పన స్థావరంగా మారిందని పేర్కొన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందుతుందని కూన శ్రీశైలం గౌడ్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



# కూకట్పల్లిలో మహిళా శక్తి వేడుకలు

## మహిళల ఆర్థిక సాధికారతకు కృషి



కేపీహెచ్బీ కాలనీ, మనం న్యూస్ : వివేకానంద నగర్లోని పీఏసీ ఛైర్మన్ ఆరెకపూడి గాంధీ కార్యాలయం మహిళా శక్తి వేడుకలకు వేదికైంది. సోమవారం కూకట్పల్లి పట్టణ మహిళా సమాఖ్య సర్కిల్-24 పరిధిలోని స్వయం సహాయక సంఘాల ప్రతినిధులు, సభ్యులతో జరిగిన ఈ సమావేశంలో పీఏసీ ఛైర్మన్ ఆరెకపూడి గాంధీ, డీసీ గంగాధర్, కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు, ప్రాజెక్ట్ ఆఫీసర్ రాజశేఖర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పీఏసీ ఛైర్మన్ గాంధీ మాట్లాడుతూ మహిళా శక్తి వేడుకలలో భాగంగా స్వయం సహాయక సంఘాల ప్రతినిధులు, సభ్యులతో సమావేశం జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. 2023-24, 2024-25 సంవత్సరాలకు (2023 నుండి 2025 వరకు) ఎంపికైన 1447 స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలుగా రూ.2,80,36,790 మంజూరైనట్లు తెలిపారు. ఈ పథకం కింద లోన్, ప్రమాద బీమా లభిస్తాయని వెల్లడించారు. మహిళా శక్తి పథకం గొప్ప పథకమని, కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ధ్యేయమని గాంధీ పేర్కొన్నారు.మహిళా శక్తి పథకం కింద పెట్రోల్ బంకులు, ఎలక్ట్రికల్ బస్సులు, సోలార్ యూనిట్లు, కిచెన్, క్యాటరింగ్ వంటి వాటిలో లబ్ది పొందవచ్చని, గ్రూప్ సభ్యులకు రూ.1 లక్ష నుండి రూ.20 లక్షల వరకు రుణ సదుపాయం కలదని, వ్యక్తిగత రుణాలు రూ.3 లక్షల నుండి రూ.3.50 లక్షల వరకు లభిస్తాయని, బ్యాంక్ లింకేజీ ద్వారా రుణాలు పొందవచ్చని గాంధీ వివరించారు. 18 నుండి 60 సంవత్సరాల లోపు అర్హత కలిగిన ప్రతి మహిళను గ్రూపులో చేర్చి, గ్రూపులను బలోపేతం చేయాలని ఆయన సూచించారు. మలేరియా, డెంగ్యూ నివారణ చర్యలపై అవగాహనా ఐఈసీ క్యాంపులు నిర్వహించాలని కూడా గాంధీ కోరారు.ప్రతి మహిళ స్వయం సహాయక సంఘాలలో చేరి, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలతో పాటు ఆర్థికంగా ఎదగడానికి బ్యాంకుల ద్వారా రుణ సదుపాయం పొంది అభివృద్ధి చెందాలని గాంధీ పిలుపునిచ్చారు. ప్రభుత్వం ద్వారా వచ్చిన ప్రతి అవకాశాన్ని అందిపుచ్చుకొని, ఆర్థికంగా బలోపేతం కావాలని, మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని, స్వయం శక్తితో ఆర్థికంగా ఎదగాలనే సంకల్పంతో ఆర్థిక చేయూతనందించేందుకు మహిళా శక్తి పథకం ఒక గొప్ప కార్యక్రమమని గాంధీ స్పష్టం చేశారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన ఇందిరా మహిళా శక్తి పథకం మహిళలు ఆర్థికంగా ఎదగడానికి, వారి కుటుంబాలకు ఆసరాగా నిలబడడానికి, వారి కాళ్లపై నిలబడడానికి, ఆర్థిక స్వావలంబన కొరకు ఎంతగానో తోడ్పడుతుందని పీఏసీ ఛైర్మన్ గాంధీ అన్నారు. మహిళల జీవితాలలో వెలుగులు నింపుతామని, మహిళా సాధికారతకు కృషి చేస్తానని, మహిళా సోదరీమణులకు అన్ని విధాలుగా అండగా ఉంటానని, ఏ చిన్న సమస్య వచ్చినా తన దృష్టికి తీసుకువస్తే తప్పకుండా పరిష్కరిస్తానని, అన్ని విధాలుగా అండగా ఉంటానని గాంధీ హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో నాయకులు సంజీవ రెడ్డి, దొడ్ల రామకృష్ణ గౌడ్, పోతుల రాజేందర్, ఎండీ ఇబ్రహీం, చంద్రమోహన్ సాగర్, సీఓలు పాపయ్య గౌడ్, ముస్తఫా, సుజాతతో పాటు స్వయం సహాయక సంఘాల ప్రతినిధులు, సభ్యులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# మంద కృష్ణ మాదిగకు జన్మదిన శుభాకాంక్షలు

## దరువు అంజన్నకు సన్మానం

కేపీహెచ్బీ కాలనీ, మనం న్యూస్ : సోమవారం డ్రీమ్లాండ్ గార్డెన్లో పద్మ మంద కృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా ఆల్విన్ కాలనీ 124 డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పట్వారీ శశిధర్, మంద కృష్ణ మాదిగను కలిసి శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపాడు.అలాగే, తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతిక శాఖ సలహాదారుగా నియమితులైన ప్రముఖ తెలంగాణ ఉద్యమకారుడు, ఓయూ జేఏసీ ఛైర్మన్, కాంగ్రెస్ పార్టీ నాయకుడు దరువు అంజన్నకు మంద కృష్ణ మాదిగ చేతుల మీదుగా జరిగిన సన్మాన కార్యక్రమంలో పట్వారీ శశిధర్ పాల్గొన్నాడు. ఈ సందర్భంగా దరువు అంజన్నను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపాడు.ఈ కార్యక్రమంలో బోర నాగేశ్వర్ రావు, బాబ్జి, లోకేష్ రెడ్డి, టీం పట్వారీ సభ్యులు పాల్గొన్నారు.

# పది గంటల పని విధానం రద్దు చేయాలి

## సీఐటీయూ డిమాండ్

కేపీహెచ్బీ కాలనీ, మనం న్యూస్ : తెలంగాణ ప్రభుత్వం తీసుకొచ్చిన పది గంటల పని విధానం జీవో నంబర్ 282ను తక్షణమే రద్దు చేయాలని సీఐటీయూ మేడ్చల్ జిల్లా సహాయ కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్ డిమాండ్ చేశారు. కూకట్పల్లి నియోజకవర్గంలోని కైట్లాపూర్ డంపింగ్ యార్డ్లో ఈ జీవో కాపీలను దగ్ధం చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఐలాపురం రాజశేఖర్ మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం 'ప్రజా పాలన' అని చెబుతూనే, ప్రజలను, కార్మిక వర్గాన్ని యాజమాన్యాల వద్ద బానిసలుగా మార్చే జీవోలు తీసుకురావడం సమంజసం కాదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే కార్మిక వర్గం తీవ్ర



శ్రమదోపిడీకి గురవుతోందని, తమ గోడును ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని కార్మికులు భావిస్తున్న తరుణంలో, యాజమాన్యాలకు మరింత లాభం చేకూర్చేందుకు జీవో నంబర్ 282 తీసుకురావడం అహంకారపూరిత చర్య అన్నారు. ఈ జీవోను వెంటనే రద్దు చేయాలని ఆయన స్పష్టం చేశారు.కార్మికులపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే, 73 షెడ్యూల్ పరిశ్రమల్లో కనీస వేతనాల జీవోలను సవరించకుండా దాదాపు ఏడు సంవత్సరాలు అవుతున్నా వాటిని పట్టించుకోకుండా, కార్మికులను మరింత బానిసలుగా చేసే పది గంటల పని విధానం తీసుకురావడం యాజమాన్యాలకు కొమ్ముకాయడమే అని రాజశేఖర్ దుయ్యబట్టారు. జీవో నంబర్ 282ను రద్దు చేయకుంటే పెద్ద ఎత్తున ఆందోళనలు, పోరాటాలు చేస్తామని, కార్మికులందరినీ ఏకం చేసి రాష్ట్ర ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎస్ ఎం గిరి, శివాజీ, మహ్మద్, సోమయ్య, అఖిల్, ప్రవీణ్, రాఘవేంద్ర, మల్లేష్, నరేష్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# 28 మంది డాక్టర్లకు బి.సి.రాయ్, అబ్దుల్ కలాం అవార్డులు

కేపీహెచ్బీ కాలనీ, మనం న్యూస్ : ప్రపంచ వైద్యుల దినోత్సవం సందర్భంగా రాందేవరావు హాస్పిటల్లో పని చేస్తున్న 28 మంది అనుభవజ్ఞులైన, సేవా నిరతి కలిగిన డాక్టర్లను యాక్ట్ నౌ ఫౌండేషన్ బి.సి. రాయ్ మెడికల్ ఎక్సలెన్స్, ఎ.పి.జె. అబ్దుల్ కలాం మెడికల్ ఎక్సలెన్స్ అవార్డులతో సత్కరించింది. ఈ సన్మాన కార్యక్రమం ఆదివారం హైటెక్స్లో జరిగింది. హాస్పిటల్ మెడికల్ డైరెక్టర్ డా. కమలాకర్ దేశ రక్షణలో, వైద్య రంగంలో 57 సంవత్సరాల అపార అనుభవం కలిగి ఉన్నందుకు లైఫ్టైమ్ అచీవ్మెంట్ అవార్డుతో సత్కరించబడ్డారు.

స్త్రీ, ప్రసూతి విభాగంలో 55 సంవత్సరాల అనుభవం ఉన్న డా. కె. ఛాయా దేవికి లివింగ్ లెజెండ్ అవార్డు ప్రదానం చేశారు.రాందేవరావు ఆసుపత్రిలోని వివిధ విభాగాలలో పనిచేస్తున్న డాక్టర్లు డా. ఐ. ధనలక్ష్మి (జనరల్ ఫిజిషియన్), డా. పి. శ్రీనివాసులు (జనరల్ సర్జన్), డా. జె. సుధారాణి (అనస్థీషియాలజిస్ట్), డా. పి. భవాని దివ్య (పీడియాట్రిషియన్), డా. ఎల్. ప్రమోదిని (గైనకాలజిస్ట్), డా. ఎం. మంజుల (గైనకాలజిస్ట్), డా. సుప్రియ (గైనకాలజిస్ట్), డా. బి. పావని (పాథాలజిస్ట్), డా. రాజీవ్ వర్మ (ఆర్థోపీడిషియన్), డా. లోకేష్ రెడ్డి (రేడియాలజిస్ట్), డా. కార్తీక్ (రేడియాలజిస్ట్), డా. మౌనిక (రేడియాలజిస్ట్), డా. స్వాతి రెడ్డి (ఎమర్జెన్సీ ఫిజిషియన్), డా. సుమ (ఎమర్జెన్సీ ఫిజిషియన్), డా. నాగేంద్ర (పల్మనాలజిస్ట్), డా. సైదులు (గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్), డా. స్మిత (క్రిటికల్ కేర్), డా. ధృతి (క్రిటికల్ కేర్), డా. స్వాతి (డెర్మటాలజిస్ట్), డా. డి. రాధ (ఆప్తాల్మాలజిస్ట్), డా. మంజుల (ఆప్తాల్మాలజిస్ట్), డా. శ్రీదివ్య (ఆప్తాల్మాలజిస్ట్), డా. సత్యనారాయణ (మెడికల్ ఆఫీసర్)లను ఎ.పి.జె. అబ్దుల్ కలాం అవార్డులతో సత్కరించారు.అలాగే, డా. ఎన్. యోబును ప్రత్యేకంగా ఎక్సలెన్స్ ఇన్ హాస్పిటల్ అడ్మినిస్ట్రేషన్ మరియు పయనీర్ ఇన్ హాస్పిటల్ అడ్మినిస్ట్రేషన్ అవార్డులతో సత్కరించారు.







# దుండిగల్ ప్రభుత్వ పాఠశాలకు వాటర్ ప్యూరిఫైయర్ అందజేత

## రాజు పటేల్ మెమోరియల్ ట్రస్ట్ సేవలు ప్రశంసనీయం

దుండిగల్, మనం న్యూస్ : దుండిగల్ మున్సిపల్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో కలుషిత నీటి సమస్యను గుర్తించిన రాజు పటేల్ మెమోరియల్ ట్రస్ట్, విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని తక్షణమే స్పందించింది.పాఠశాలలో తాగునీరు కలుషితమవుతుందని, దానిని తాగితే విద్యార్థులు అనారోగ్యానికి గురయ్యే అవకాశం ఉందని తెలుసుకున్న ట్రస్ట్ సభ్యులు ఈ విషయాన్ని ఛైర్మన్ ఆకుల యశ్వంత్ పటేల్ దృష్టికి తీసుకువెళ్ళారు. ఆయన వెంటనే స్పందించి, ట్రస్ట్ ద్వారా ప్రభుత్వ పాఠశాలకు ఒక వాటర్ ప్యూరిఫైయర్ను అందించారు. మండల ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వేదాశ్రీ, ఇతర ఉపాధ్యాయులకు ట్రస్ట్ ఫౌండర్ ఆకుల యశ్వంత్ పటేల్ ఈ ప్యూరిఫైయర్ను అందజేశారు.ఈ కార్యక్రమంలో విఘ్నేష్ చారి, ఆకుల మల్లేష్, ఆకుల విజయ్ సాయి, తురాయి భాను గౌడ్, తలారి రాజ్కుమార్, దొంతి మహేష్, చెల్కల కిరణ్, శ్రీధర్ గౌడ్, నవీన్, నాగరాజు, అభిషేక్, నదీమ్ పాల్గొన్నారు.

# హనుమాన్ చాలీసా పారాయణంలో చిన్నారుల అంతర్జాతీయ రికార్డు

## ఆరెకపూడి గాంధీ అభినందన



కేపీహెచ్బీ కాలనీ, మనం న్యూస్ : కూకట్పల్లి డివిజన్లోని పాపిరెడ్డి నగర్ కాలనీకి చెందిన డాక్టర్ సుజిత్ మోహన్, శ్రీదివ్య దంపతుల పిల్లలు - 8 ఏళ్ల దృశ్య మీనన్, 6 ఏళ్ల దృవీత్ మీనన్ - హనుమాన్ చాలీసాను అత్యంత వేగంగా పారాయణం చేసి అంతర్జాతీయ స్థాయి గుర్తింపు పొందారు. ఇంటర్నేషనల్ వరల్ రికార్డ్స్, యంగ్ అచీవర్స్ విభాగంలో అత్యుత్తమ విజయాన్ని సాధించి, అంతర్జాతీయ కిడ్స్ ఐకాన్ అవార్డు 2025ను అందుకున్న సందర్భంగా సోమవారం పీఏసీ ఛైర్మన్ ఆరెకపూడి గాంధీ చిన్నారులను శాలువాతో సత్కరించి ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా పీఏసీ ఛైర్మన్ ఆరెకపూడి గాంధీ మాట్లాడుతూ చిన్నారులు అతి తక్కువ సమయంలో అత్యంత వేగంగా హనుమాన్ చాలీసా పారాయణం చేసి రికార్డు సృష్టించడం చాలా గొప్ప విషయమని కొనియాడారు. ఇది అందరికీ గర్వకారణమని, చిన్నారులను ప్రత్యేకంగా అభినందిస్తున్నానని ఆయన అన్నారు. దృశ్య రెండు నిమిషాల కంటే తక్కువ సమయంలో, దృవీత్ మీనన్ హనుమాన్ చాలీసాను పఠించే తమ అద్భుతమైన సామర్థ్యంతో అందరినీ ఆశ్చర్యపరిచారని గాంధీ పేర్కొన్నారు. ఈ అద్భుతమైన ఘనత పిల్లల అసాధారణ జ్ఞాపకశక్తి, ఏకాగ్రతను ప్రతిబింబించడమే కాకుండా, ఇంత చిన్న వయస్సులోనే వారి భక్తి, క్రమశిక్షణను కూడా హైలైట్ చేస్తుందని గాంధీ వివరించారు. ఉచ్చారణలో స్పష్టత, బలమైన ఆధ్యాత్మిక సంబంధంతో దృశ్య తన వయసుకు మించి ప్రతిభ, దృష్టిని ప్రదర్శించిందని ఆయన ప్రశంసించారు. ఆమె సాధించిన విజయం అంకితభావం, సాంస్కృతిక విలువలు, ప్రారంభ అభ్యాస శక్తికి నిదర్శనం అని ఆరెకపూడి గాంధీ అభివర్ణించారు.ఈ ప్రత్యేక రికార్డును సృష్టించడం ద్వారా దృశ్య మీనన్ భారతదేశంలోని ప్రకాశవంతమైన యువ మేధస్సులలో తగిన స్థానాన్ని సంపాదించిందని పీఏసీ ఛైర్మన్ అన్నారు. ఈ అసాధారణ సాధనకు ఇంటర్నేషనల్ వరల్ రికారడ్స్ ఆమెను సత్కరించిందని, ఆమె భవిష్యత్ ప్రయత్నాలన్నింటిలోనూ నిరంతరంగా మరిన్ని విజయాలను సాధించాలని ఆశిస్తున్నానని పేర్కొన్నారు. ఈ చిన్నారులు ఎంతో మందికి ఆదర్శంగా నిలిచారని గాంధీ అన్నారు. తల్లిదండ్రులు పిల్లలలో దాగిన సృజనాత్మకతను వెలికి తీసి, వారు ఎంచుకున్న రంగాలలో అభివృద్ధి చెందేలా ప్రోత్సహించి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని ఆరెకపూడి గాంధీ సూచించారు.ఈ కార్యక్రమంలో నాయకులు సంజీవ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, బ్రిక్ శ్రీనివాస్, అనిల్, తిరుపతి, కుమార్, శ్రీకాంత్, కరుణ తదితరులు పాల్గొన్నారు.

# కూకట్పల్లి కాపు సంఘంలో విభేదాలు

## నకిలీ కమిటీలపై అసోసియేషన్ ఆగ్రహం

కేపీహెచ్బీ కాలనీ, మనం న్యూస్: కూకట్పల్లి కాపు వెల్ఫేర్ అసోసియేషన్ (రిజిస్ట్రేషన్ నంబర్ 1738/2002) అంతర్గత రాజకీయాలు ఇప్పుడు బయటపడ్డాయి. గత కొంతకాలంగా కొందరు వ్యక్తులు పదవీకాంక్షతో నకిలీ కమిటీలు ఏర్పాటు చేసి, కాపు సామాజిక వర్గం పేరుతో తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని అసోసియేషన్ అధ్యక్షుడు మోటేపల్లి భరత్ కుమార్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. కార్యనిర్వాహకులు డేగల వెంకట నాగేశ్వరరావు, కార్యవర్గ సభ్యులు, కాపు పెద్దల సమక్షంలో జరిగిన సమావేశంలో ఈ విషయంపై చర్చించి కీలక నిర్ణయాలు తీసుకున్నారు.గత 40 సంవత్సరాలుగా కూకట్పల్లిలో కాపు సామాజిక వర్గం ఐక్యతతో, నిష్పక్షపాతంగా వివిధ కార్యక్రమాలు



నిర్వహిస్తోంది. అయితే, ప్రస్తుతం కొంతమంది స్వార్థ ప్రయోజనాల కోసం సంఘంలో అనైక్యత సృష్టించే ప్రయత్నం చేస్తున్నారని అసోసియేషన్ స్పష్టం చేసింది. గతంలో కాపు సంఘ పదవులకు రాజీనామా చేసి, పార్టీ జెండాలు మోసిన కొందరు తిరిగి కాపు సంఘ అధ్యక్ష పదవులను ఆశించి లబ్ధి పొందాలని చూస్తున్నారని, ఇది కాపు సామాజిక వర్గ ఐక్యతకు భంగం కలిగిస్తుందని అసోసియేషన్ అభిప్రాయపడింది. ఇటువంటి పదవీకాంక్షతో పదిమంది వ్యక్తులు కాపు సామాజిక వర్గాన్ని అనైక్యతకు గురి చేస్తున్నారని పేర్కొంది.ఇటువంటి ప్రయత్నాలను కూకట్పల్లి కాపు వెల్ఫేర్ అసోసియేషన్ చూస్తూ ఊరుకోదని, ఇప్పటివరకు కాపు సామాజిక వర్గం పేరుతో ఏర్పాటు చేసిన కమిటీలు కానీ, ఇకపై రాబోయే కమిటీలు కానీ పరిగణనలోకి తీసుకోబడవని అసోసియేషన్ స్పష్టం చేసింది. ఇకపై 'కూకట్పల్లి కాపు' పేరుతో మరో అసోసియేషన్ ఏర్పాటు చేయడం కుదరదని కాపు సంఘం సమిష్టిగా నిర్ణయించింది.అసోసియేషన్ తలపెట్టిన కార్యవర్గ ఎన్నికలను నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు పెద్దలు, అందరి సమక్షంలో కలిగినిడి ఉమామహేశ్వరరావు అధ్యక్షతన ఆగస్టు మాసంలో నిర్వహించాలని నిర్ణయించారు. ఈ నిర్ణయానికి కాపు సామాజిక వర్గ సభ్యులు కట్టుబడి ఉండాలని కూడా నిర్ణయం తీసుకున్నారు. ఈ పరిణామాలు కూకట్పల్లి కాపు సామాజిక వర్గంలో చర్చనీయాంశంగా మారాయి.

# జూలై 9 సమ్మెలో రవాణా రంగ కార్మికులు పాల్గొనాలి

## ఏఐఆర్టీడబ్ల్యూఎఫ్ పిలుపు




కేపీహెచ్బీ కాలనీ, మనం న్యూస్ : జూలై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో రవాణా రంగ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆల్ ఇండియా రోడ్ ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ (సిఐటియు అనుబంధం) రాష్ట్ర పూర్వ కార్యదర్శి ఎం శంకర్ పిలుపునిచ్చారు. సోమవారం కూకట్పల్లి రామాలయం కమాన్ వద్ద శ్రీమాత ఆటో స్టాండ్లో ఈనెల 9న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ గోడపత్రికలను విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా రోడ్ ట్రాన్స్పోర్ట్ వర్కర్ ఫెడరేషన్ రాష్ట్ర పూర్వ కార్యదర్శి ఎం శంకర్, సిఐటియు నాయకులు రాములు, అర్జున్, ధర్మారావు పాల్గొని ప్రసంగించారు. రవాణా రంగంలో పనిచేస్తున్న కార్మికులందరికీ వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. ప్రమాద బీమా, థర్డ్ పార్టీ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని కోరారు. ప్రైవేట్ సంస్థలైన ఉబర్, రాపిడో మొదలైన ప్రైవేట్ యాప్లను నియంత్రించి, కేరళ రాష్ట్ర ప్రభుత్వం 'సవారి రైడర్ యాప్' తరహాలో దేశవ్యాప్తంగా ప్రభుత్వ యాప్ను రూపొందించి అమలు చేయాలని అన్నారు. ప్రైవేట్ యాప్ల దోపిడీని అరికట్టాలని, 2019 మోటార్ వెహికల్ సవరణ చట్టాన్ని ఉపసంహరించుకోవాలని, 29 లేబర్ కోడ్లను పునరుద్ధరించి, నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు.ఆటో, ట్రాలీ, లారీ, డీజీఎం, బస్సు మొదలగు రవాణా రంగంలో పనిచేస్తున్న కార్మికులందరికీ సంక్షేమ పథకాలు అమలు చేయాలని, అర్హులైన పేదలకు డబుల్ బెడ్రూం ఇళ్ళు ఇవ్వాలని నాయకులు కోరారు. ఆటో స్టాండ్ అడ్డాల కోసం పార్కింగ్ స్థలాన్ని కేటాయించి మౌలిక సదుపాయాలు కల్పించాలని, ఆర్టీఏ, ట్రాఫిక్ పోలీసుల వేధింపులను అరికట్టాలని వారు విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఆటో డ్రైవర్లకు సంవత్సరానికి 10,000 ఆర్థిక సాయం వెంటనే విడుదల చేయాలని కూడా డిమాండ్ చేశారు.పై డిమాండ్ల సాధన కోసం జరిగే దేశవ్యాప్త సమ్మెలో రవాణా రంగ కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలని ఎం శంకర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సుధాకర్, భాస్కర్, యాకయ్య, ముఖలింగం, గోపి, శ్రీను, యాకూబ్, నరేష్, శివ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# జేఎన్టీయూహెచ్ సివిల్, ప్రింటింగ్ పూర్వ విద్యార్థుల మహాసమ్మేళనం



కేపీహెచ్బీ కాలనీ, మనం న్యూస్ : జేఎన్టీయూహెచ్ పరిధిలోని జేఎన్టీయూసీఈహెచ్ సివిల్, ప్రింటింగ్ ఇంజినీరింగ్ విభాగాలకు చెందిన 1996-2000 బ్యాచ్ పూర్వ విద్యార్థులు సిల్వర్ జూబ్లీ పునర్మిళన సభను జూలై 12, 2025 (శనివారం) నిర్వహించనున్నారు.ఈ కార్యక్రమం ఉదయం 10:00 నుండి మధ్యాహ్నం 1:30 గంటల వరకు, సివిల్ ఇంజినీరింగ్ విభాగం సెమినార్ హాల్, జేఎన్టీయూసీఈహెచ్లో జరగనుంది.ఈ సందర్భంగా జేఎన్టీయూహెచ్ ఉపకులపతి ప్రొఫెసర్ టి. కిషన్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, పూర్వ విద్యార్థులను ఉద్దేశించి స్ఫూర్తిదాయక ప్రసంగం చేయనున్నారు.ఈ సభకు ఆహ్వానం అందించేందుకు 1996-2000 బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఉపకులపతిని వారి కార్యాలయంలో కలిసి ఆహ్వాన పత్రం అందించారు. ఈ సందర్భంగా రిజిస్ట్రార్ డా. కె. వెంకటేశ్వరరావు, పాలమూరు విశ్వవిద్యాలయం ఉపకులపతి డా. జి.ఎన్. శ్రీనివాస్, అల్యూమ్నీ వ్యవహారాల డైరెక్టర్ డా. పి. భ్రమర, జేఎన్టీయూసీఈహెచ్ ప్రిన్సిపల్ డా. జి.వి. నరసింహారెడ్డి, సివిల్ ఇంజినీరింగ్ విభాగధిపతి డా. ఎం. జనార్ధన్ పాల్గొన్నారు.ఈ పునర్మిళన సభ పూర్వ విద్యార్థులకు తమ విద్యా జీవితంలోని మధుర జ్ఞాపకాలను పునఃస్మరించేందుకు, గురువులకు, విశ్వవిద్యాలయానికి కృతజ్ఞతలు తెలిపేందుకు, విద్యార్థుల మధ్య బంధాన్ని బలోపేతం చేసేందుకు ఒక అపూర్వ అవకాశంగా నిలవనుంది.సివిల్, ప్రింటింగ్ ఇంజినీరింగ్ 1996-2000 బ్యాచ్కు చెందిన పూర్వ విద్యార్థులందరినీ ఈ హృదయపూర్వక సభకు హాజరై విశ్వవిద్యాలయ గౌరవాన్ని మరింత మెరిపించవలసిందిగా ఆహ్వానిస్తున్నాం

# నిజాంపేట్ కమిషన్వ చర్యలు తీసుకోవాలని ప్రజావాణిలో ఆకుల సతీష్ ఫిర్యాదు

నిజాంపేట్, మనం న్యూస్ : నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలోని పార్కులు, ప్రభుత్వ స్థలాలు, చెరువులు, రహదారుల ఆక్రమణలు, అక్రమ నిర్మాణాలపై మున్సిపల్ కమిషనర్ చర్యలు తీసుకోవడం లేదని ఆకుల సతీష్ ఆరోపించాడు. దీనిపై తక్షణమే కమిషన్వ చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవారం అడిషనల్ కలెక్టర్ (లోకల్ బాడీ) రాధిక గుప్తాకు ప్రజావాణిలో ఫిర్యాదు చేశాడు.ప్రజా ఆస్తులను కాపాడడంలో ప్రస్తుత కమిషనర్ విఫలమయ్యాడని సతీష్ అన్నాడు. అక్రమార్కులకు షోకాజ్ నోటీసులు జారీ చేసి, అనంతరం ఎలాంటి చర్యలు తీసుకోకుండా సహకరిస్తున్నాడని ఆరోపించాడు. ముఖ్యంగా బాచుపల్లి బంధం కుంట వద్ద విజన్ కన్స్ట్రక్షన్ చెరువులో తప్పుడు అనుమతులు పొంది నిర్మాణాలు చేపట్టినా, ఫిర్యాదు చేసిన ఆరు నెలలుగా చర్యలు శూన్యమని వివరించాడు.అలాగే, నిజాంపేట్ శ్రీనివాస్ నగర్ కాలనీ మాస్టర్ ప్లాన్ రహదారి, సర్వే నంబర్ 191లోని ప్రభుత్వ భూమిలో అనుమతులు రద్దు చేయాలని ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదన్నాడు. ప్రగతి నగర్ సాయి లక్ష్మీ లేఅవుట్ సర్వే నంబర్ 183లోని పార్కు స్థలం (1800 చదరపు గజాలు)లో



నిర్మాణ అనుమతులు ఇచ్చేందుకు ప్రయత్నిస్తున్నారని తెలిపాడు. రేణుక ఎల్లమ్మ కాలనీ, సర్వే నంబర్ 486లోని రహదారి ఆక్రమణకు గురైన నిర్మాణానికి నోటీసులు ఇచ్చి నాలుగు నెలలు గడిచినా చర్యలు లేవని సతీష్ వెల్లడించాడు.ఇంకా, రహదారి ఆక్రమించి గేటు నిర్మాణం, ప్రగతి నగర్ సర్వే నంబర్ 141లో అనుమతి పొంది ప్రభుత్వ భూమి సర్వే నంబర్ 142లో చేపట్టిన నిర్మాణం (1000 చదరపు గజాలు) అనుమతులు రద్దు చేయాలని బాచుపల్లి ఎమ్మార్వో జూన్లో ఉత్తరం రాసినా, కమిషనర్ చర్యలు తీసుకోలేదన్నాడు. బాచుపల్లి బ్లాక్ డైమండ్ కాలనీలోని రెండు పార్కుల కబ్జాలు, సాయి నగర్ ఫ్రీడం పార్క్ ఆక్రమణ, అక్రమ నిర్మాణాలపై ప్రస్తుత కమిషనర్ ఎలాంటి చర్యలు తీసుకోకపోగా, అక్రమ నిర్మాణదారులకు సహకరిస్తున్నాడని సతీష్ మండిపడ్డాడు.ప్రస్తుత మున్సిపల్ కమిషన్వ తక్షణమే చర్యలు తీసుకోవాలని, ప్రజా ఆస్తుల్లో అక్రమ నిర్మాణదారులపై చర్యలు తీసుకుని, క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఆకుల సతీష్ డిమాండ్ చేశాడు. ఈ కార్యక్రమంలో అరుణ్ రావు, ఈశ్వర్ రెడ్డి, తిలోక్ తదితరులు పాల్గొన్నారు.

## మొహర్రం, తొలి ఏకాదశి వేడుకల్లో కోలన్ హన్మంత్ రెడ్డి

నిజాంపేట్, మనం న్యూస్: నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాచుపల్లి డబుల్ బెడ్రూంల మూడో బ్లాక్ నివాసులు మొహర్రం, తొలి ఏకాదశి



పండుగలను పురస్కరించుకుని ప్రార్థనలు, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.నివాసుల ఆహ్వానం మేరకు హన్మంత్ రెడ్డి అన్నదాన కార్యక్రమాన్ని తన చేతుల మీదుగా ప్రారంభించాడు. ఈ కార్యక్రమంలో మొదటి బ్లాక్ అధ్యక్షుడు బాల బ్రహ్మచారి, మూడో బ్లాక్ అధ్యక్షుడు ప్రవీణ్, ఐ మధ్, అన్వర్, సంతోష్, దుర్గ ప్రసాద్, వెంకట్రావు, డాక్టర్ రాజు, నందకుమార్, మల్లేష్, నీలకంఠం, రాజు, ఉమర్ తదితరులు పాల్గొన్నారు

## కూకట్పల్లిలో మహిళా సాధికారతపై సమీక్ష

కేపీహెచ్బీ కాలనీ, మనం న్యూస్ : మున్సిపల్ కార్యాలయంలో సోమవారం జరిగిన మహిళా శక్తి వారోత్సవాల కార్యక్రమంలో భాగంగా పట్టణ సమాఖ్య మహిళా మీటింగ్లో కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు నియోజకవర్గ మహిళా సమాఖ్య సభ్యులు, సీఓలతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించే దిశగా కూకట్పల్లి నియోజకవర్గంలోనే తొలిసారిగా పావలా వడ్డీ రుణాలను ప్రారంభించినట్లు గుర్తు చేశారు. అది రాష్ట్రవ్యాప్తంగా విస్తరించి నేడు ఎంతో మంది మహిళలకు చేయూతనిస్తుందని పేర్కొన్నారు. ప్రస్తుతం మహిళలు అన్ని రంగాల్లో రాణించే విధంగా, వారికి చిన్న పరిశ్రమలను ప్రోత్సహించే విధంగా తక్కువ వడ్డీలతో రుణాలు అందించేందుకు అవగాహన కల్పించాలని సూచించారు. బ్యాంకుల ద్వారా రుణ సౌకర్యం ఏ విధంగా అందుతుందో వారికి తెలియజేయాలని చెప్పారు.అలాగే, నియోజకవర్గంలోని చాలా మంది మహిళలకు స్వయం ఉపాధి శిక్షణలో భాగంగా శిక్షణ అందించి కుట్టుమిషన్లు కూడా అందించామని కృష్ణారావు తెలిపారు. ఇంకా అనేక రంగాల్లో వారు ఉన్నత స్థితికి చేరుకోవడానికి సహకారం అందించే విధంగా కృషి చేస్తామని, ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉండి తగిన సలహాలు, సూచనలు ఇచ్చే విధంగా ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ముద్దం నరసింహ యాదవ్, సబీ యా గౌసుద్దీన్, మహిళా సమాఖ్య సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## బాలానగర్లో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పర్యటన

### సమస్యల పరిష్కారానికి తక్షణ ఆదేశాలు

కేపీహెచ్బీ కాలనీ, మనం న్యూస్ : సోమవారం కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు బాలానగర్ డివిజన్లోని శ్రీశ్రీ నగర్, ఇందిరా నగర్ బస్తీలలో పర్యటించి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. సమస్యల పరిష్కారం దిశగా అధికారులకు అక్కడికక్కడే ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా బస్తీలలో నెలకొన్న డ్రైనేజీ, రోడ్లు, మంచినీటి సదుపాయాలకు సంబంధించిన పెండింగ్లో ఉన్న పనులను త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. గత పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఇందిరానగర్, శ్రీశ్రీ నగర్ రూపురేఖలు మారాయని, ఒకప్పుడు ఈ ప్రాంతంలో కనీస మౌలిక సదుపాయాలైన డ్రైనేజీ, రోడ్లు, విద్యుత్ వ్యవస్థలు ఉండేవి కావని కృష్ణారావు గుర్తు చేశారు. మాజీ పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ సహకారంతో కాలనీ రూపురేఖలు మార్చామని ఆయన అన్నారు. అతి త్వరలోనే పెండింగ్ పనులు కూడా పూర్తిచేసి ఈ కాలనీలను అత్యంత సుందరంగా తీర్చిదిద్దే బాధ్యత తీసుకుంటానని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఈ సందర్భంగా స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ, వాటర్ వరక్స్ మొదలైన అన్ని విభాగాల అధికారులు, బస్తీ వాసులు పాల్గొన్నారు.



## రూ.1.60 కోట్లతో నాలా విస్తరణ పనులు

### కార్పొరేటర్ సబిహా గౌసుద్దీన్ పర్యవేక్షణ

కేపీహెచ్బీ కాలనీ, మనం న్యూస్ : కూకట్పల్లి నియోజకవర్గంలోని అల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ సబిహా గౌసుద్దీన్ సోమవారం రామారావు నగర్లో జరుగుతున్న నాలా అభివృద్ధి పనులను పరిశీలించారు. వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకుని లోతట్టు ప్రాంతమైన రామారావు నగర్లో నివసించే ప్రజలకు నాలా ఉక్కిరిబిక్కిరి సమస్య నుండి ఉపశమనం కలగాల్సిన అవసరం ఉందని ఆమె పేర్కొన్నారు. ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సహకారంతో అదనంగా మంజూరు చేసిన రూ.1 కోటి 60 లక్షల వ్యయంతో రిటైనింగ్ సైడ్ వాల్స్, స్లాబ్ నిర్మాణ పనులు వేగంగా సాగుతున్నాయి. పనుల పురోగతిని అధికారులతో అడిగి తెలుసుకున్న ఆమె, నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కాంట్రాక్టర్కు ఆదేశాలు జారీ చేశారు.ఈ కార్యక్రమంలో కేకేపీ బీసీ సెల్ అధ్యక్షులు నాగుల సత్యం, వెంకటయ్య, ఆవుల సంజీవ, సాంబశివ, ముక్తార్ తదితరులు పాల్గొన్నారు.







బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అశ్వంత్ కుమార్ తన జన్మదినోత్సవం సందర్భంగా బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్, మాజీ మంత్రి హరీష్ రావును కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు.
కేపీహెచ్బీ కాలనీ, మనం న్యూస్

## తెలంగాణ బీజేపీ నూతన అధ్యక్షుడు రామచంద్రరావుకు భాస్కర్ రెడ్డి అభినందన

కేపీహెచ్బీ కాలనీ, మనం న్యూస్ : తెలంగాణ రాష్ట్ర భారతీయ జనతా పార్టీ నూతన అధ్యక్షుడిగా రామచంద్రరావు నియమితులైన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా సోమవారం శేర్లింగంపల్లి నియోజకవర్గం, వివేకానంద నగర్ డివిజన్ బీజేపీ సీనియర్ నాయకుడు భాస్కర్ రెడ్డి, రామచంద్రరావు నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ బీజేపీ పార్టీలో రామచంద్రరావు అంచలంచెలుగా ఎదుగుతూ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా నియామకం కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. రానున్న స్థానిక ఎన్నికలలో బీజేపీ పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని ఆయన అన్నారు.



# ఇయ్యని భూములని ప్లాట్స్ లిస్ట్ లోంచి తొలగించాలి

**ఫార్మాసిటి వ్యతిరేక పోరాట కమిటీ ఆధ్వర్యంలో ఆర్డీవో అనంతరెడ్డికి వినతిపత్రం**



ఇబ్రహీంపట్నం జూలై 7 (మనం న్యూస్): కోర్టు లో స్టే ఉన్న భూములకి కూడా ప్లాట్స్ ఇస్తున్నట్టు లిస్టు లో పేర్కొన్నారు. ఇది కోర్టు దిక్కరణ. ఈ లిస్టులోంచి ఇయ్యని భూముల సర్వే నంబర్లు, రైతుల పేర్లు తొలగించాలని ఫార్మాసిటీ వ్యతిరేక పోరాట కమిటీ ఆధ్వర్యంలో ఆర్డీవో అనంత రెడ్డికి వినతి పత్రం అందజేశారు. అనంతరం ఫార్మాసిటీ వ్యతిరేక పోరాట కమిటీ సభ్యులు మాట్లాడుతూ...ఇయ్యని భూములని ప్లాట్స్ లిస్ట్ లోంచి తీసివేయ్యాలని, ఒప్పంద పత్రాలని కూడా తిరిగి పూర్తిగా సవరించాలని డిమాండ్ చేశారు.

ప్రభుత్వం ఫార్మా సిటీ లో సేకరించిన భూముల కోసం ఇస్తున్న ప్లాట్స్ గురించి రైతులతో సంతకాలు చేయిస్తున్న ఒప్పంద పత్రాలు మోస పూరితంగా ఉన్నాయి. ఇందులో అసైన్మెంట్ భూమి, పట్టా భూమి, సర్వే నెంబర్, ఎకరాలు, వంటి వివరాలు ఏమి లేవు. ప్లాట్ విస్తీర్ణం కూడా రాయలేదు. కేవలం 'మా భూమికి మీరు నష్టపరిహారం తో ఇచ్చే ప్లాట్ తీసుకునేందుకు అంగీకరిస్తున్నాము. ఇక ముందు దీని గురించి ఎటువంటి కోర్టు కు వెళ్ళాము' అని రాయించుకున్నారు.

ఈ కాగితాల మీద రైతులు వారు ఇచ్చిన అసైన్మెంట్ భూమి గురించి సంతకం చేసినా, అందులో 'మా భూమి' అని రాసారు. కాబట్టి తర్వాత పట్టా భూమి గురించి కూడా ఒప్పుకున్నట్టు చూపించటం వారికి తేలిక. ఇప్పటికే పట్టా భూములు ఇయ్యని రైతులు గతంలో అసైన్మెంట్ భూములు ఇచ్చారు. ఈ రైతులు కోర్టులో కేసు వేసి స్టే తెచ్చుకున్నారు. ఇప్పుడు ఈ ఒప్పంద పత్రాల మీద సంతకం చేస్తే భవిష్యత్ లో అధికారులు ఈ పత్రాలు చూపించి రైతులని మోసం చేసే ప్రమాదం ఉంది. కాబట్టి ఇప్పటి వరకు పట్టా భూములు ఇయ్యని రైతులు ఈ పత్రాల పైన సంతకాలు చేయవద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫార్మాసిటీ వ్యతిరేక పోరాట కమిటీ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు..

# కొంపల్లి అభివృద్ధికి రూ.12 కోట్లు

**కూన శ్రీశైలం గౌడ్ హామీ**



కొంపల్లి, మనం న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని కొంపల్లి మున్సిపాలిటీలో అభివృద్ధి లేక ఇబ్బందులు పడుతున్న పలు కాలనీల సమస్యలను కొంపల్లి మాజీ సర్పంచ్ జిమ్మీ దేవేందర్, కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ దృష్టికి తీసుకువచ్చాడు. దీనిపై వెంటనే స్పందించిన శ్రీశైలం గౌడ్, జిమ్మీ దేవేందర్తో కలిసి అభివృద్ధి పనుల కోసం రూ. 12 కోట్ల ప్రతిపాదనలతో సీఎం డీ శ్రీదేవిని కలిశాడు.సీఎం డీ శ్రీదేవి ఈ వినతిపత్రంపై సానుకూలంగా స్పందిస్తూ, త్వరలోనే నిధులు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చింది.అదేవిధంగా, కొంపల్లి, దుండిగల్ మున్సిపాలిటీలలో, నిజాంపేట్ కార్పొరేషన్లో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగులు ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చే విధంగా పనిచేస్తున్నారని, వారిని కట్టడి చేయాలని కూన శ్రీశైలం గౌడ్ సీఎం డీని కోరాడు. ఈ విషయంపై కఠిన చర్యలు తీసుకుంటానని సీఎం డీ హామీ ఇచ్చింది.

# కేపీహెచ్బీలో ఘనంగా ఎంఆర్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం

కేపీహెచ్బీ కాలనీ, మనం న్యూస్ : ఇందిరానగర్, బాలానగర్ మండలం, కూకట్పల్లి నియోజకవర్గం యందు మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎంఆర్పీఎస్) 31వ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని జెండా ఆవిష్కరణ ఘనంగా జరిగింది. అదేవిధంగా పద్మశ్రీ మందకృష్ణ మాదిగ 60వ జన్మదినాన్ని పురస్కరించుకొని వేడుకలు నిర్వహించి కేక్ కట్ చేశారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మేడ్చల్ జిల్లా ఇంచార్జ్ కూకట్పల్లి ముని రాతి అరుణ్ కుమార్ మాదిగ విచ్చేశారు. బాలానగర్ మండల్ ఇంచార్జ్ రాస మల్ల యాదగిరి మాదిగ, ఎంఆర్పీఎస్ రాష్ట్ర నాయకులు బాచుపల్లి మండల ఇంచార్జ్ ముత్యపాగ శ్రీనివాస్ మాదిగ, ఎంఆర్పీఎస్ సీనియర్ నాయకులు కూకట్పల్లి మండల్ ఇంచార్జ్ శ్రీనివాస్ సాయి మాదిగ, సన్నీ మాదిగ, అల్లాపూర్ డివిజన్ అధ్యక్షులు శశి కుమార్ మాదిగ, కురుమయ్య మాదిగ, రాజు మాదిగ, అంబేద్కర్ సంఘం అధ్యక్షులు మధు మాదిగ, దగ్గుపాటి వెంకటేష్ మాదిగతో పాటు వివిధ ఎంఆర్పీఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





# మందకృష్ణ మాదిగకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన నాయకులు

రంగారెడ్డి,జూలై7(మనం న్యూస్): చంపాపేట్ చౌరస్తాలో సోమవారం ఎమ్మార్పీఎస్, నాయకుల ఆధ్వర్యంలో పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎమ్మార్పీఎస్ ఎం ఎస్ పి నాయకులు కార్యకర్తల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఎల్బీనగర్ చంపాపేట్ సీనియర్ నాయకులు కే ప్రభాకర్ ముఖ్యఅతిథిలుగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మందకృష్ణ మాదిగ దళిత ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన నాయకుడిగా, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన కృషి గణనీయమైందని, చంపాపేట్ చౌరస్తాలో ఆయన జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయని ఎమ్మార్పీఎస్ నాయకులు జన్మదిన వేడుకలలో శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ చంపాపేట్ డివిజన్ సీనియర్ నాయకులు , మల్లెపోగు రాజు, ఎస్ నరసింహ, రాము, వినోద్, నిరంజన్, నర్సింగ్ రావు, కంబాలపల్లి రాము, నాగరాజు, జగన్నాథం, నరసింహారావు నేతాజీ, దుబ్బరాజు నేతాజీ, శివ, ఎస్ సంజన, ఏ అంబన్న, శ్రీనివాస్,సురేష్, మంద నరసింహ (దేవ) రవి, బైగల్ల రాము, నర్సింగరావు, వి రవి, వెంకటేష్, రమేష్ స్థానికులు తదితరులు పాల్గొన్నారు.



# అమర్ నాథ్ యాత్ర.. పూర్వజన్మ సుకృతం..

**- భాజపా సీనియర్ నాయకులు నాదం.**

కాప్రా, జులై 7 (మనం న్యూస్): జమ్మూ కాశ్మీర్ శ్రీనగర్ కు 90 కిలో మీటర్ల దూరంలో సుమారు 16 అడుగుల ఎత్తున ఉన్నటువంటి పవిత్ర (మంచు లింగం) అమర్నాథ్ స్వాముల దర్శనం చేసుకోవడం జరిగిందని సీనియర్ బిజెపి నాయకులు నాదం అన్నారు, చైనా ఎప్రిల్ లో జరిగిన పహల్గా ఘటన తర్వాత కూడా భక్తులు పెద్ద ఎత్తున స్వామివారిని దర్శనం చేసుకోవడానికి విచ్చేస్తున్నారు, నిన్న మొన్న ప్రతిరోజు సుమారుగా 17,000 మంది దర్శనం చేసుకోగా నేడు 10 గంటల వరకు 18 వేలకు పైగా దర్శనాలు అయి పోయినాయని సంబంధిత అధికార వర్గాలు తెలిపాయి. కేంద్ర ప్రభుత్వం కూడా చాలా భద్రతా చర్యలు మంచి సౌకర్యాలు ఏర్పాటు చేసింది. దర్శన కార్యక్రమంలో పి సుదర్శన్, డి నాదం, వై రాజేష్ , గణేష్ యాదవ్, విజయ్ కిరణ్ కుమార్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# సూరారం ఎక్స్ రోడ్డులో ప్రమాదకర ట్రాన్స్ఫార్మర్

**తొలగించాలని డిమాండ్**

కుత్బుల్లాపూర్, మనం న్యూస్ : సూరారం ఎక్స్ రోడ్డులో ఉన్న ట్రాన్స్ఫార్మర్ అత్యంత ప్రమాదకరంగా మారిందని, భారీ వాహనాలు, ముఖ్యంగా ఆర్టీసీ, స్కూల్ బస్సులు వెళ్ళేటప్పుడు దానికి తగిలే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో ఒకసారి ఇలాగే ప్రమాదం జరిగినట్లు తెలుస్తోందని, భవిష్యత్తులో పెద్ద ప్రమాదం సంభవించే అవకాశం ఉందని హెచ్చరించారు. ఈ విషయమై ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా అధికారులు పట్టించుకోవడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ మేరకు స్థానిక జోనల్ కమిషనర్కు, సర్కిల్ కమిషనర్లకు వినతి




పత్రం సమర్పించారు. జోనల్ కమిషనర్ దీనిపై స్పందిస్తూ ట్రాన్స్ఫార్మర్ను త్వరలో తొలగిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

**రోడ్లపై అక్రమ ట్రాన్స్ఫార్మర్లు, ప్లాస్టిక్ నిషేధంపై వినతి**

అదేవిధంగా, జంట సర్కిళ్లలో బహుళ అంతస్తుల భవనాలను నిర్మించేటప్పుడు సొంతంగా ట్రాన్స్ఫార్మర్లకు స్థలం వదలకుండా రోడ్లపై ఏర్పాటు చేయడం చాలా ప్రమాదకరమని, భవిష్యత్తులో ఏదైనా పైప్లైన్ వేయాలంటే రోడ్లు పగలగొట్టవలసి వస్తుందని స్థానికులు పేర్కొన్నారు. ఇకనైనా ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేసేటప్పుడు మున్సిపల్ అనుమతి లేనిదే రోడ్లపై చేయకుండా జీహెచ్ఎంసీ అధికారులు ఎలక్ట్రిక్ విభాగానికి నోటీసులు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.జోనల్ పరిధిలో నాణ్యత లేని ప్లాస్టిక్ను నివారించాలని, ప్లాస్టిక్తో చేసిన విస్తరాకులను కూడా మార్కెట్లో లేకుండా చూడాలని, తయారీదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు. వివిధ దేవస్థానాల వద్ద ప్లాస్టిక్ కవర్లు ఇవ్వకుండా, పండుగల సందర్భంగా చెక్కులు ఇస్తున్న విషయాన్ని ప్రతి కమిటీ సభ్యునికి వివరంగా తెలియజేయాలని జోనల్ కమిషనర్కు వినతి పత్రం సమర్పించారు.

# అలుపెరుగని పోరాట యోధుడు మంద కృష్ణ మాదిగ

## దుండిగల్-మల్లంపేట రహదారిపై స్థానికుల ధర్నా

**నక్షా రోడ్డు తెరవాలని డిమాండ్**




దుండిగల్, మనం న్యూస్ : మల్లంపేట రహదారిపై సోమవారం స్థానికులు ధర్నా నిర్వహించారు. గ్రామ నక్ష ప్రకారం (పాత హైదరాబాద్) రహదారిని తక్షణమే తెరవాలని వారు డిమాండ్ చేశారు. ఆదివారం ప్రణీత్ ఆంటీలియా ప్రహరీ గోడను కూల్చివేసిన నేపథ్యంలో మల్లంపేట స్థానికులు తమ నిరసన వ్యక్తం చేశారు. ప్రణీత్ ఆంటీలియా గేట్లు వెంటనే తెరవాలని వారు ధర్నా చేపట్టారు. గతంలో గ్రామ నక్ష ప్రకారం హైడ్రా అధికారులకు ఫిర్యాదు చేయగా, హైడ్రా చొరవతో పాత హైదరాబాద్ రోడ్డుతో పాటు అంతర్గత రోడ్లు కూల్చివేశారు. మల్లంపేట ప్రధాన రహదారిలో ట్రాఫిక్ సమస్యలు ఉండవని, మల్లంపేట ఔటర్ రింగురోడ్డు వద్ద వాహనాల రాకపోకలు సాగించేలా ప్రణీత్ ఆంటీలియా ప్రహరీని తొలగించారు.దీంతో తమ ప్రహరీ గోడ తొలగింపు అన్యాయమని, తమకు న్యాయం చేయాలని నిన్న ప్రణీత్ ఆంటీలియా వాసులు ధర్నా చేయగా, ఈ రోజు మల్లంపేట రహదారి ట్రాఫిక్ సమస్య పరిష్కరించాలని మల్లంపేట వాసులు ధర్నా చేశారు.ఈ సందర్భంగా మల్లంపేట వాసి ఆంజనేయులు తమ ఆవేదనను వెలిబుచ్చారు.

## కాంగ్రెస్ శ్రేణుల మధ్య కొలన్ రాజశేఖర్ రెడ్డి జన్మదినోత్సవం

కుత్బుల్లాపూర్, మనం న్యూస్ : సోమవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొలన్ రాజశేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలు



ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి, కొలన్ వీరేందర్ రెడ్డి సహా పలువురు సీనియర్ కాంగ్రెస్ నాయకులు, బ్లాక్ అధ్యక్షులు, కార్పొరేషన్ అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులు, కార్యకర్తలు, మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లు, యువజన కాంగ్రెస్ నాయకులు, ఐఎన్టియుసి, ఎన్ఎస్యుఐ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల సమక్షంలో కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకలు జరుపుకున్నారు. అనంతరం పలు పాఠశాలల్లో విద్యార్థులకు పుస్తకాల పంపిణీ కూడా చేశారు.



## ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం

కడ్తాల్, జులై 07 ( మనం, న్యూస్ ) : రంగారెడ్డి జిల్లా కడ్తాల్ మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. అదే విదంగా మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పోతుగంటి కృష్ణ, కడ్తాల్ మండల అధ్యక్షుడు అబ్బు రమేష్, ఉపాధ్యక్షుడు గురిగళ్ళ నరేష్, గ్రామ అధ్యక్షుడు కంబాలపల్లి శ్రీకాంత్, మంకీ శీను, ముత్తు కృష్ణ, మంకీ శ్రీను, రమేష్, ఒగ్గు మహేష్, అంజి, పలువురు పాల్గొన్నారు.

**ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు పోతుగంటి కృష్ణా మాదిగ**




(మనం జులై07/తలకొండపల్లి): తలకొండపల్లి మండల కేంద్రంలో ఘనంగా ఎమ్మార్పీఎస్ 31 వ ఆవిర్భావ దినోత్స పద్మశ్రీ మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా అధికార ప్రతినిధి పోతుగంటి కృష్ణ మాదిగ సోమవారం తలకొండపల్లి మండలం కేంద్రం బస్టాండ్ ఆవరణలో ఏర్పాటు చేసిన ఎమ్మార్పీఎస్ గద్దెను ప్రారంభించి ఎమ్మార్పీఎస్ జెండా ఎగరవేశారు ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవ అదేవిధంగా సామాజిక ఉద్యమల పితామహుడు వర్గీకరణ విజయసారధి మన్యులు పద్మశ్రీ గ్రహీత గౌరవ, మందకృష్ణ జన్మదినం సందర్భంగా ప్రత్యేకంగా ఏర్పాటు చేయించిన కేక్ కట్ చేసి టపాకాయలు కాల్చి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం పక్కనే ఉన్న హాస్పిటల్లో పేషెంట్లకు, ప్రయాణికులకు అరటి పండ్లు పంచారు ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్ ఎఫ్ నాయకులు పాల్గొని మాట్లాడుతూ..

ఎమ్మార్పీఎస్ స్థాపించి 31 సంవత్సరలు పూర్తి చేసుకున్న ఏ రాజకీయ పార్టీ చేయలేని పనులు ఎమ్మార్పీఎస్ చేసింది ఎమ్మార్పీఎస్ స్థాపించిన నాటి నుంచి నేటి వరకు కేవలం మాదిగ జాతికే కాకుండా ఈ సమాజానికి చేసినటువంటి పనులను సాధించిన విజయాలను గుర్తు చేసుకోవడం జరిగింది.30 ఏళ్లుగా ఉద్యమానికి అండ దండలుగా నిలిచిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో.. మండల అధ్యక్షులు తుడుం శ్రీను మాదిగ ఎమ్మెస్ ఎఫ్ జిల్లా అధికార ప్రతినిధి పోతుగంటి శ్రీకాంత్ మాదిగ,జిల్లా ఉపాధ్యక్షులు తుడుం కిరణ్ మాదిగ,జిల్లా కార్యదర్శి కిరణ్ పూలే మాదిగ,ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు రామ చంద్రయ్య మాదిగ, పోతుగంటి కుమార్,రాజు,పద్మ అనిల్, గణేష్ ,విష్ణు,అంజి, మల్లేష్,నరసింహ,శ్రీను, రాజు, ప్రహ్లాద్,భీముడు,జంగయ్య, శేఖర్, విజయ్, బాలురాజు,మహేష్, ఉదయ్ కిరణ్, బన్నీ,ఉపేందర్,సురేష్, కృష్ణ , శ్రీకాంత్, బాలు, రమేష్,యాదగిరి,మండల విద్యార్థి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ పథకం వల్ల పేదలకు ఎంతో మేలు తడిసిన ప్రతీప్ రెడ్డి

(మనం జులై07/తలకొండపల్లి) సీఎంఆర్ఎఫ్ పథకం వల్ల పేదలకు ఆర్థికంగా ఎంతో మేలు జరుగుతుందని చౌదర్పల్లి కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు తడిసిన ప్రదీప్ రెడ్డి అన్నారు పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం యువ నాయకుడు తడిసిన ప్రదీప్ రెడ్డి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో మంజూరైన సీఎంఆర్ ఎఫ్ చెక్కులను అందించిన యువ నాయకుడు తడసిన ప్రదీప్ రెడ్డి సోమవారం తలకొండపల్లి మండల పరిధిలోని చౌదర్ పల్లి గ్రామానికి చెందిన తడిసిన లక్ష్మారెడ్డి కి సీఎంఆర్ఎఫ్ ద్వారా రూ.,25000 వేల రూపాయల చెక్కు సప్పిడి ఈశ్వర్ 6500 రూపాయల సీఎంఆర్ ఎఫ్ చెక్కులను అందించడం జరిగినదికాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఉపసర్పంచ్ బీ శ్రీనివాస్ రెడ్డి,టి.శ్రీరామ రెడ్డి,కాలే మహేష్,జాజాల నరేష్ తదితరులు పాల్గొన్నారు





## క్షుణ్ణంగా పరిశీలించాలి

**-హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన**

లక్డీకాపూల్, మనం న్యూస్: ప్రజావాణిలో ప్రజలు అందచేసిన అర్జీలను సత్వరమే పరిష్కరించుటకు చర్యలు తీసుకోవాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో పాల్గొని ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హరిచందన మాట్లాడుతూ, ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని, సమస్యల పరిష్కారానికి అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి, పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. దరఖాస్తులు పెండింగ్ లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు.









# వైభవంగా...

ఒక్కటైన జర్నలిస్టు కుటుంబాలు

జర్నలిస్టుల సంక్షేమానికి మనం కార్యచరణ షురూ

మనం కుటుంబం ఎడిటర్ రమేష్ కుమార్



# మనం ఆత్మీయ సమ్మేళనం

''మనం దినపత్రిక'' ఇది రెండు అక్షరాల టైటిల్ యే .. పదం కూడా చూడడానికి చిన్నదిగానే ఉంటుంది. కానీ, ''మనం'' ఈ పేరు వింటేనే అదో రకమైన ప్రేమానుబంధానికి నిలువేత్తు నిదర్శనం.. ఇక, వినడానికి చూడడడానికి కూడా స్నేహ పూర్వక, మానవ సంబంధానికి అందరికి దగ్గరగా ఉంటొంది. అందరికి కూడా మధురానుభూతిని కలిగిస్తది. ఇక్కడ పనిచేయడం అంటేనే జర్నలిస్టులకు ఎనలేని నాలేడ్జ్‌తో పాటు నూరు శాతం ఆనందాన్ని, సంతోషాన్నిస్తది. 2016లో ఆరంభమైన ''మనం దినపత్రిక'' ఎనిమిది వసంతాలు పూర్తీ చేసుకోని తోమ్మిదవ వసంతంలోకి అడుగుపెట్టిన సందర్భాన దినపత్రికలో పనిచేసే జర్నలిస్టులు,ఎడిటోరియల్, సెంట్రల్ డెస్క్‌తో పాటు వివిద విభాగాల సిబ్బందితో.. సంస్థ యాజమాన్యం (జర్నలిస్ట్ కుటుంబాల) ఆత్మీయ సమ్మేళనం అత్యంత ఘనంగా నిర్వహించారు.





